**నగరనిజం**

తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562

Email Id : nagaranijam@gmail.com

Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 250 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 29 శుక్రవారం,నవంబర్,2024 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


## లింగంపల్లి కాటన్ మిల్లులో అగ్ని ప్రమాదం

**భారీగా నష్టం**





నారాయణపేట,నవంబర్ 28,( నగర నిజం):నారాయణపేట జిల్లాలోని లింగంపల్లి స్టేజి సమీపంలో గల పత్తి కాటన్ మిల్ లో గురువారం అగ్ని ప్రమాదం జరిగింది. ఈ కాటన్ మిల్ లో టన్నులకొద్దీ పత్తి దగ్ధమైంది. లక్షల్లో గల నష్టం జరిగింది.ఇట్టి సంఘటనపై పనిచేసే సిబ్బంది ఫైర్ అధికారులకు సమాచారాన్ని అందించారు.

## కోయిల్ సాగర్‌లో రైతు సంబరాలు

**సీఎం రేవంత్ రెడ్డి,దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ చిత్రపటానికి పాలభిషేకం**

**క్వింటాల్ కు 500 బోనస్ అకౌంట్లో జమ కావడంతో హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు**



నవంబర్ 28,(నగరనిజం ప్రతినిధి)తెలంగాణ ప్రభుత్వం రైతులకు క్వింటాల్ వరికి 500ల రూపాయల బోనస్ ను రైతు అకౌంట్లో జమ చేస్తున్న సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం కోయిల్ సాగర్ గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఎకర వరి ధ్యానంకు 500 రూపాయల అదనంగా రైతు అకౌంట్లో జమ కావడంతో 10నుంచి 12 వేల రూపాయల అదనంగా రైతుకు ఆదాయం వస్తుందని రైతులు వర్షం వ్యక్తం చేశారు..రైతురుణమాఫీ,500రూపాయల బోనస్ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## టీడబ్ల్యూజేఎఫ్ నారాయణపేట జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక




నారాయణపేట, నవంబర్ 28, (నగరనిజం):తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) నారాయణపేట జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికైంది. గురువారం జిల్లా కేంద్రంలో జరిగిన ఫెడరేషన్ జిల్లా ద్వితీయ మహాసభలో జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బి.శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా నర్సింహులు, కార్యదర్శిగా టి. మాధవ్, సహాయ కార్యదర్శిగా ఖాజా అబ్దుల్ ఖలిక్, కోశాధికారిగా ఎస్. లింగం, కార్యవర్గ సభ్యులుగా సురేష్ సర్జన్, బాల్ రాజు, శ్రీనివాస్, మోహన్ రాజ్, ఖమ్రొద్దీన్, దేవేంద్రప్ప, ఆంజనేయులు, దబాయ్ ఆంజనేయులు, ఆనంద్, ఇమామ్, హుస్సేన్ తదితరులు ఎన్నికయ్యారు. వీరితో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా డి. నారాయణ, ఏ. వెంకట్రాములు, జాతీయ కౌన్సిల్ సభ్యులుగా గద్దెగూడెం యాదయ్య ఎన్నికయ్యారు.

## టీబీజేఏ కమిటీ ఎన్నిక

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) అనుబంధ తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్**

(టీబీజేఏ) నారాయణపేట జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సోఫీ, ఉపాధ్యక్షుడిగా జమ్మితల్ అలీ, కార్యదర్శిగా మద్దిలేటి, సహాయ కార్యదర్శిగా శివప్రసాద్, కోశాధికారిగా సలాం, కార్యవర్గ సభ్యులుగా మహబూబ్, నాగేంద్ర, ప్రవీణ్, సయ్యద్ అయూబ్ హుస్సేన్, రమేష్, శ్రీనివాస్ తదితరులను జిల్లా మహాసభలో ఎన్నుకున్నారు.

## సీసీకుంట ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత యోగ శిక్షణ తరగతులు ప్రారంభం



నవంబర్ 28,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా చిన్నచింతకుంట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మరియు తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో యోగ శిక్షణ శిబిరం గురువారం రోజు ప్రారంభించారు.ఈ సందర్భంగా యోగ శిక్షకులు శ్రీనివాసులు,రేణుక మాట్లాడుతూ యోగ చేయడం వల్ల బీపీ,షుగర్ గుండె,శ్వాస సంబంధించిన వ్యాధులు,అధిక బరువు లాంటి శారీరక,మానసిక వ్యాధుల నుండి విముక్తి పొందవచ్చు అన్నారు. అదేవిధంగా విద్యార్థుల శారీరక పెరుగుదలకు,జ్ఞాపకశక్తి పెరుగుటకు,గర్భిణీలు ఆరోగ్యంగా ఉండడానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రతిరోజు ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ఉదయం 7 నుండి 8 గంటల వరకు,సాయంత్రం 4నుండి 5 వరకు యోగ శిక్షణ తరగతులు ఉంటాయి.కావున సీసీ కుంట మండల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పూలే జీవితం నేటికీ సమాజ స్ఫూర్తికి ఆదర్శం

**డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు**



హైదరాబాద్ నవంబర్ 28 (నగరనిజం న్యూస్ )సమాజం పటిష్టంగా ఉండాలంటే ప్రతి వ్యక్తికి విద్య అనేది ప్రాథమిక హక్కుగా ఉండాలని పోరాడిన సమసమాజ దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలంగాణ బీసీ కమిషన్ పూర్వ చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అన్నారు.సమాజంలో అసమానతలను భరించడం కాదు వాటిని ఎదురించి నిర్మూలించాలని పోరుబాట పట్టాలని బోధించిన సామాజిక పరివర్తకుడు మహాత్మా పూలే అని వకుళాభరణం పేర్కొన్నారు.గురువారం నాడు 135వ హాత్మా పూలే 135వ వర్ధంతి సందర్భంగా అంబర్పేట్ ఆలీ కేఫ్ చౌరస్తా వద్దగల మహాత్మా పూలే విగ్రహానికి పూలమాలవేసి ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన సభలో మాట్లాడుతూ..కుల వివక్షతను బహిరంగంగానే వ్యతిరేకించి దాని నిర్మూలనకు భారత సమాజంలో వెలుగులు ప్రసరించేలా చేసిన మహనీయుడు పూలే అని ఆయన అన్నారు. స్త్రీ విద్య ద్వారా సమాజ అభివృద్ధికి బలమైన పునాది వేశారు అన్నారు. సమాజంలో అన్యాయాలను ప్రశ్నించడమే కాదు నిర్మూలన కూడా ఆయన జీవితాంతం కృషి చేశారు అని అన్నారు.కుల వివక్ష నుండి ప్రజలకు విముక్తి లభించాలని, సామాజిక అసమానతలను ఎప్పటికప్పుడు బహిరంగంగా ఎత్తిచూపారు ప్రజలను చైతన్యవంతులను చేశారు ఆయన కేవలం విమర్శలకు మాత్రమే పరిమితం కాకుండా వివక్ష నిర్మూలనకు నిర్మాణాత్మకమైన ప్రతిపాదనలను చేశారు. పూలే సత్యశోధక సమాజ్ పీడిత వర్గాలకు గొంతుగా నిలబడింది ఆయన ఆశయాలు ప్రగతిశీల సమాజ నిర్మాణానికి కీలక అడుగులుగా పడ్డాయి. సమాజ శ్రేయస్సు అంటే అందరికీ సమాన హక్కులు లభించాలని పూలే పోరాడారు అని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎస్సీ , ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు డిక్లరేషన్ల పేరిట ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకొని ఫలితాలు అందించినప్పుడే మహాత్మా పూలేకు ఘనమైన నివాళి అని డాక్టర్ వకుళాభరణం అభిప్రాయపడ్డారు.







నగరనిజం

29 శుక్రవారం,నవంబర్,2024

# ఫుడ్ పాయిజన్,ఆత్మహత్య ఘటనలపైన న్యాయవిచారణ జరిపించాలి

### ఏబివిపి కూకట్పల్లి విభాగ్ ఆధ్వర్యంలో రాస్తారోకో



హైదరాబాద్ నవంబర్ 28 (నగరనిజం న్యూస్ )అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఈరోజు కూకట్పల్లి విభాగ్ సికింద్రాబాద్ జిల్లా ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ABVP సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ బాలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలంగా గురుకుల వసతి గృహాల్లో 38 సార్లు ఫుడ్ పాయిజన్ బారిన పడి వెలాది మంది విద్యార్థులు అస్వస్థకు గురయ్యారుని, తదితర కారణాలతో దాదాపు 51 మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్న కనీస బాధ్యత లేని రేవంత్ సర్కార్ నిమ్మకు నిరుఎత్తినట్టు ప్రవర్తించాడని ABVP తీవ్రంగా ఖండిస్తూంది అని అన్నారు.ఒక బాధ్యత వహించాల్సిన మహిళా మంత్రి కొండా సురేఖ గారు ఫుడ్ పాయిజన్ కి కారణం హాస్టల్ ఫుడ్ తినడం వల్ల జరగలేదు బైట ఫుడ్ వల్ల జరిగింది అని అమాయక విద్యార్థుల పైన నిరాధార ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా నిరంతరం పాఠశాల నుండి బాసర ఐఐఐటీ వరకు అన్ని విద్యాసంస్థలలో విద్యార్థులు రోజుకు ఒకరు పిట్టల రాలిపోతున్న ప్రభుత్వం కనీసం విచారణ చెప్పటని కరణంగా మరిన్ని చావులకు దారితీస్తున్నాయిని ముమ్మటకి ఇవి ప్రభుత్వం హత్యలేఅని మండి పడ్డారు.ఉన్న వసతి గృహాలో మౌలిక వసతులు కల్పించలేని అసమర్థ ప్రభుత్వం కొత్తగా ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంభిస్తాం అంటూ ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి విద్యార్థులకు జరుతున్న అన్యాయాలపైన న్యాయవిచారణ జరిపించి కారకులను కఠినంగా శిక్షించాలి.వసతి గృహాల పక్క భవనాలు నిర్మించాలి,ఇష్టానుసారంగా ఫుడ్ కాంట్రాక్ట్ ఇవ్వకుండా ప్రభుత్వం బాధ్యత వహించి ప్రభుత్వమే నాణ్యత కలిగిన సరుకులను అందిచాలని ABVP డిమాండ్ చేస్తుంది.లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు... రాష్ట్రంలో విద్యార్థులకు సమస్యలు వస్తే చెప్పొకోవడానికి కనీసం విద్యాశాఖ మంత్రి దిక్కులేడు .విద్యాశాఖ మంత్రిని ఎందుకు నియమించలె అని ప్రశ్నిస్తే స్వయంగ ముఖ్యమంత్రి పరాయవేక్షయిస్తున్నారని ప్రగల్భాలు పలుకుతున్నారు కానీ ముఖ్యమంత్రికి కనీసం సోయిలేదు.ముఖ్యమంత్రికి విద్యాశాఖను పట్టించుకోవడం చేతగాదని అనడానికి ఈ సంఘటలన్నీ నిదర్శనం.ఇప్పటికైనా విద్యాశాఖ మంత్రిని నియమించాలి అని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో లో సికింద్రాబాద్ జిల్లా మెంబెర్షిప్ ఇంచార్జి పాండు,రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నందు ,శ్రీరామ్ ,వంశీ ,పవన్,తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు జ్యోతిబా పూలే

### మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



హైదరాబాద్ నవంబర్ 28 (నగరనిజం న్యూస్ )బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు, సమాజంలో మూఢనమ్మకాలు, అంధవిశ్వాసాలతో నలిగిపోతూ అణగారిన బడుగు బలహీన వర్గాలకు కొత్తదారి చూపిన గొప్ప సామాజిక కార్యకర్త మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ , బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు ,బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ , తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక కార్యకర్త, ఆలోచనాపరుడు, కుల వ్యతిరేక సంఘ సంస్కర్త మరియు రచయిత జ్యోతిబా పూలే అని కొనియాడారు.మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ దేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సామాజిక కార్యకర్త, మహిళల ఉద్ధరణ కోసం, వారికి జరుగుతున్న అన్యాయాన్ని ఎదురించడం కోసం కృషిచేశారు.తన భార్య, సావిత్రీబాయి పూలేతో కలిసి, దేశంలో స్త్రీల విద్య కోసం పోరాడి, మహిళలకు పాఠశాల విద్యను అందించారు.నాటి సమాజంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పూలే పోరాటాలు చేశారు.జ్యోతిబా పూలే భార్య సావిత్రిబాయి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్ది, స్త్రీపురుషులు కులమతాలకతీతంగా విద్యనభ్యసించేలా మొదటి పాఠశాలను ప్రారంభించారు.నాటి సమాజంలో వితంతువులు ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులను గ్రహించి వారి కోసం ఆశ్రమాన్ని స్థాపించారు.వితంతువులైన మహిళలకు పునర్వివాహాలపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారు.జ్యోతిబా పూలే గారిని ఆదర్శంగా తీసుకుని వారి ఆశయాలను దేశ ప్రధాని నరేంద్ర మోదీ గారు ముందుకు తీసుకెళ్తున్నారు.నరేంద్ర మోదీ గారు బీసీ, ఎస్సీ, ఎస్టీలకు మేలు చేసేలా పాలన అందిస్తున్నారు. మహాత్మా జ్యోతిబా పూలే గారి ఆశయాలకు అనుగుణంగా ఓబీసీ వర్గానికి చెందిన సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి నరేంద్ర మోదీ గారిని దేశానికి ప్రధానమంత్రిగా చేసిన ఘనత భారతీయ జనతా పార్టీది.దేశంలో సామాజిక మార్పు జరగడానికి మూలకారకులు జ్యోతిబా పూలే, అంబేద్కర్ అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు.కాంగ్రెస్ పాలనలో మంత్రివర్గంలో, కార్పొరేషన్ పదవులు, నియామకాల్లో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలకు సమఆదరణ కరువైంది.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన ఆరు నెలల్లో కులగణన చేస్తామని చెప్పారు. ఏడాది గడిచినా చేయలేకపోయారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇంతవరకు అమలు చేయలేదు.మహాత్మా జ్యోతిబా పూలే సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి.. బీసీ సబ్ ప్లాన్ కు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పారు. ఇంతవరకు చేయలేదు.బీసీ వ్యాపారస్తులకు రూ. 10 లక్షల మేర పూచీకత్తు లేకుండా రుణాలిస్తామన్నారు. ఆ మాటే మరిచిపోయారు.మహాత్మా జ్యోతిబా పూలే, దొడ్డి కొమురయ్య, కొండా లక్ష్మణ్ బాపూజీ, జయశంకర్, శ్రీకాంతాచారి విగ్రహాలను ఆవిష్కరిస్తామని చెప్పారు. ఇంతవరకు చేయలేదు. కాంగ్రెస్ పాలనలో అనేక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు పురుగుల అన్నంతిని ఆసుపత్రులపాలవుతున్నారు.కాంగ్రెస్ పార్టీ బీసీలు, ఎస్సీలు, ఎస్టీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు పోరాటం చేస్తాం.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేసేలా బీసీ చైతన్య యాత్ర నిర్వహిస్తామన్నారు.

# నవంబర్ 30, డిసెంబరు 1న స్వామి సుఖభోదానంద గీతా ప్రవచనం



హైదరాబాద్ నవంబర్ 28 (నగరనిజం న్యూస్) నవంబర్ 30 నుండి డిసెంబరు 1, రెండు రోజులపాటు, ప్రముఖ ఆధ్యాత్మిక గురువు సుఖభోదానంద స్వామి గీతా ప్రవచనాలను హైదరాబాద్ ఖైరతాబాద్ ది ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ విశ్వేశ్వరయ్య భవన్లో 'ప్రసన్న ట్రస్ట్' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని పివిఆర్కె ప్రసాద్ తెలిపారు. సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు జరిగే ఈ అరుదైన కార్యక్రమంలో స్వామి వారు రచించిన 'లైఫ్ మేనేజ్మెంట్ త్రూ భగవద్గీత' పై ప్రసంగించి తమ ప్రవచనాలను వినిపిస్తారని ఆయన తెలిపారు. ఈ పుస్తకం అత్యంత ప్రజాదరణ పొంది మిలియన్స్ కొద్ది పుస్తకాలు అమ్ముడు పోవడం ఒక గొప్ప విశేషం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు అందరికీ ప్రవేశం 'ఉచితం' అన్నారు. పూర్తి వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9989989363.

# 400 మంది మోటర్ వైండింగ్ మెకానిక్‌లకు ఫ్రీగా ఇన్సూరెన్స్ బాండ్ల పంపిణి




కరీంనగర్ నవంబర్ 28 (నగరనిజం న్యూస్ )మోటర్ వైండింగ్ మెకానిక్ ల భద్రతే తమ సంఘం ప్రధాన కర్తవ్యం అని తెలంగాణ యునైటెడ్ మోటర్ వైండింగ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కాయితోజు పవన్ కుమార్ అన్నారు. కరీంనగర్ పట్టణంలో జరిగిన సిఆర్ఐ మెకానిక్ ఆత్మీయ సమ్మేళనంలో మోటర్ మెకానిక్ లకు సుమారు 400 మందికి ఫ్రీగా ఇన్సూరెన్స్ బాండ్లు, మరియు 250 డిజిటల్ క్లాంప్ మీటర్ లను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ.. కరెంట్ మోటర్ వైండింగ్ మెకానిక్ లు తరుచు ఏదో ఒక ప్రమాదాలకు గురి అవుతుంటారని అలాంటి వారి కోసమే ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు కాయితోజు పవన్ కుమార్. మెకానిక్ ల సౌభాగ్యమే తమకు ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో మెకానిక్ లతో పాటు సీనియర్ మోటార్ మెకానిక్ హనుమంత్ రెడ్డి, గంగాధర్, సిఆర్ఐ కంపెనీ ప్రతినిధులు డిజిఎం మధుసూదన్, బ్రాంచ్ మేనేజర్ కీర్తి శ్రీనివాస్, సర్వీసింగ్ ఇంజనీర్ కన్నన్, పరమేశ్వర ఏజెన్సీస్ బృందం తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ దొంగలకు,తెలంగాణ వ్యతిరేకులకు బిఆర్ఎస్ పెద్ద పీట

### లక్షల కోట్లు కేటీఆర్ దండుపాళ్యం ముఠా దోచుకుంది

### టిపిసిసి జనరల్ సెక్రటరీ పున్న కైలాష్ నేత




హైదరాబాద్ నవంబర్ 28 (నగరనిజం న్యూస్ )దోపిడీ దొంగలకు,తెలంగాణ వ్యతిరేకులకు బిఆర్ఎస్ పెద్ద పీట వేసిందని,లక్షల కోట్లు కేటీఆర్ దండుపాళ్యం ముఠా దోచుకుందని టిపిసిసి జనరల్ సెక్రటరీ పున్న కైలాష్ నేత ఆరోపించారు. గురువారం గాంధి భవన్ లలోమీడియా సమావేశం లో మాట్లాడుతూ కేటీఆర్ నాయకత్వంలోనేడు సురభి నాటక మండలి వేసే నాటకాలు వేస్తున్నారని విమర్శహించారు.మీ పదేళ్ల పాలన.. ఏడాది రేవంత్ రెడ్డి ప్రజా పాలన మీద చేసిన సంక్షేమ అభివృద్ధి మీద చర్చ చేయండని సవాలక్ విసిరారు.పదేళ్లలో ఎక్కడ నిరసన తెలిపిన అక్రమంగా అరెస్టు చేశారు.కోళ్ళ షెడ్లల్లో పాఠశాలలు నడిపారు.కానీ రేవంత్ రెడ్డి 21100 కోట్ల బడ్జెట్ ను విద్యకు కేటాయించించారన్నారు.రెసిడెన్షియల్ పాఠశాలలకు శంకుస్థాపనలు చేసుకున్నాం.దోపిడీ దొంగలకు,తెలంగాణ వ్యతిరేకులకు పెద్ద పీట వేసింది మీరు.లక్షల కోట్లు కేటీఆర్ దండుపాళ్యం ముఠా దోచుకుంది మేరు అని అన్నారు..రైతుల సంక్షేమం కోసం పాలన కొనసాగుతుంది.తెలంగాణ మహిళలు బస్సుల్లో ప్రయాణించే 3వేల కోట్లు అదా చేసుకున్నారు.నిన్న రాత్రి పది గంటలకు కేటీఆర్ ఇంట్లో విద్యార్థి నాయకులతో సమావేశం అయ్యి.. ప్రభుత్వం కి చెడ్డ పేరు తేవాలని కుట్ర చేసింది నిజం కదా.పదేళ్లు ప్రజాస్వామ్యంలో ఉండి.. నీచ రాజకీయాలకు వ్యూహరచన చేస్తున్నారు.హింస జరిగి పోలీస్ లాఠీ ఛార్జ్ జరగాలని చూస్తున్నారు.కేటీఆర్ కి ధైర్యం ఉంటే.. కలెక్టరేట్ల ముట్టడి నువ్వు చెయ్.విద్యార్థి నాయకులను ఉసిగొల్పడం కాదు.ప్రభుత్వ టర్మ్ లోపు తప్పక 2 లక్షల ఉద్యోగాలు ఇస్తాం.జైలు నుంచి కవిత విడుదల కోసం అమిత్ షా కు కప్పం కట్టారని ఆరోపించారు.

# మన్సురాబాద్ అయ్యప్ప స్వామి దేవాలయంలో ప్రసన్న ప్రియ అయ్యప్ప భక్త సమాజం వారి నేతృత్వంలో నిత్య అన్నదాన సమర్పణ

### గురువారం నాడు అన్నదాత ప్రభులు శ్రీ రఘుచరణ్- శ్రీలత,

### కె. నాగేశ్వరరావు-రాజేశ్వరి దంపతులు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన సమర్పణ చేశారు



మన్సురాబాద్ /నగరనిజం: మన్సురాబాద్ అయ్యప్ప స్వామిదేవాలయంలోప్రసన్న ప్రియఅయ్యప్ప భక్త సమాజం వారి నేతృత్వంలో ప్రతిరోజు నిర్వహించే నిత్య అన్నదాన సమర్పణలో భాగంగా గురువారం నాడు అన్నదాత ప్రభులు శ్రీ రఘుచరణ్–శ్రీలత ,కె. నాగేశ్వర రావు–రాజేశ్వరి దంపతులు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన సమర్పణ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ... అయ్యప్ప భక్తులకు ఈ అన్నదాన సమర్పణ చేయడానికి మాకు చాలా సంతోషంగా ఉందని, అయ్యప్ప స్వామి ఆశీస్సులు మా అందరిపై ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అయ్యప్ప భక్తులు, అయ్యప్ప స్వామి మాల దారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం

### మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





నారాయణపేట,నవంబర్, 28, ( నగర నిజం):నారాయణపేట జిల్లాలోనిఉట్కూర్ మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంబించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ డా. వాకిటి శ్రీహరిఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష దివాస్‌ను విజయవంతం చేయండి-దేవరకద్ర సింగిల్ విండో ఛైర్మన్ దోకూర్ నరేందర్ రెడ్డి

### తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన రోజు నవంబర్ 29

### తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో ప్రాణాలు లెక్క చేయకుండా దీక్ష చేసిన కేసీఆర్



నవంబర్ 28,(నగరనిజం ప్రతినిధి)బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి,ఎమ్మెల్యే కేటీఆర్ పిలుపు మేరకు నవంబర్ 29న దీక్ష దివాస్ కార్యక్రమం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించబడును.ఈ దీక్ష దివస్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి,మాజీ మంత్రి డా.వి.శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి,మాజీ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి,దీక్ష దివాస్ ఇంచార్జ్ క్యామమల్లేష్,మహబూబ్ నగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొంటారు.కావున దేవరకద్ర నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని దేవరకద్ర సింగిల్ విండో చైర్మన్, నరేందర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# పత్తి కాటన్ మిల్లును పరిశీలించిన డీఎస్పీ లింగయ్య



నారాయణపేట,నవంబర్ 28,( నగర నిజం):నారాయణపేట మండలం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లింగంపల్లి వద్ద ఉన్న భాగ్యలక్ష్మి కాటన్ మిల్లు అగ్ని ప్రమాదానికి గురైన సందర్భంగా డీఎస్పీ నల్లపు లింగయ్య రూరల్ ఎస్ఐ రాముడు సంఘటన స్థలానికి చేరుకొని అగ్ని ప్రమాదానికి గల కారణాలు పరిశీలిస్తున్న డీఎస్పీ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థికసాయం చేసిన అమరేశ్వర్ రెడ్డి



నవంబర్ 28,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం గుడిబండ గ్రామానికి చెందిన దాసరి ఎల్లమ్మ మరణించడంతో బాధిత కుటుంబాన్ని పరామర్శించి,ఆర్థిక సహాయం చేసిన గౌని అమరేశ్వర్ రెడ్డి.అనంతరం బాధిత కుటుంబంకు 5000 ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి,తొండ చంద్రశేఖర్,రాములు గౌడ్, విఘ్నేశ్వర రెడ్డి,వెంకటేశ్వరరెడ్డి, సంజీవ,మన్నెం తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్‌తో నాకు ఎంతో అనుబంధం ఉంది: సినీ హీరో విజయ్ దేవరకొండ







కొల్లాపూర్ నవంబర్ 28 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) కొల్లాపూర్ పట్టణంలోని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ఆర్ ఐ డి స్వర్ణోత్సవాలలో భాగంగా నేడు సినీ హీరో విజయ్ దేవరకొండ పాల్గొన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు జూపల్లి రామేశ్వర్ రావు లతో కలిసి ఆయన అభిమానుల ఉద్దేశించి మాట్లాడారు. మాతాతయ్య కొల్లాపూర్ లో ఉద్యోగం చేస్తున్నప్పుడు మా అమ్మ, మా మేనమామ ఆర్ ఐ డి పాఠశాలలో చదువుకున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. ఏడాది పంటలు చేతికి రాగానే సింగోటం లక్ష్మీనరసింహస్వామికి మొక్కులు చెల్లించేవారమని వారు అన్నారు.

# పూలే ఆశయాలను కొనసాగిద్దాము మాజీ ఎమ్మెల్యే భీరం హర్షవర్ధన్ రెడ్డి



కొల్లాపూర్ నవంబర్ 28 (నగర నిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) మహాత్మా జ్యోతిబా పూలే వర్ధంతి సందర్భంగా కొల్లాపూర్ పట్టణంలో మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి. అనంతరం ఆయన మాట్లాడుతూ... మహాత్మా జ్యోతిరావు పూలే చూపిన బాటలో నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు అభిలాష రావు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# మాలల సింహగర్జనకు చలో హైదరాబాద్



నగర నిజం 28 నవంబర్ నగర నిజం రిపోర్ట్ శ్రీను రాయికోడు గ్రామంలో సమావేశంలో హలో మాల చలో హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో జరగబోయే మాలల సింహగర్జనకు అందరూ బయలుదేరి మాలల సింహగర్జనను జయప్రదం చేయగలరని వాల్ పోస్టర్ విడుదల చేయడమైనది ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల నాయకులు మాల మహానాడు పోస్ట్ రు విడుదల చేయడం జరిగింది.

# జ్యోతిరావు పూలే విగ్రహానికి నివాళులు అర్పించిన కార్పొరేటర్ రోజాదేవి రంగారావు



కూకట్పల్లి నవంబర్ 28,(నగర నిజం ప్రతినిధి నగేష్) :శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి వివేకానంద నగర్ డివిజన్ లోని రిక్షా పుల్లర్స్ కాలనీ లో గల జ్యోతిరావు పూలే విగ్రహానికి వారి వర్ధంతి రోజు కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పూలమాలలు సమర్పించి, నివాళులు అర్పించినారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ఒక గొప్ప సామాజికతత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘసంస్కణ దిగువ కులాల సమాన హక్కుల కొరకు ,అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం,మహిళా విద్య కోసం పోరాడిన వ్యక్తి అని,భారత దేశంలోనే మొట్టమొదటి బాలికల పాఠశాలను ప్రారంభించిన జ్యోతిరావు పూలే దంపతులు అని అన్నారు. నేటితరం జ్యోతిరావు పూలేని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాచర్ల భద్రయ్య,మధు ,మల్లేష్, కృష్ణ, యశ్వంత్, జగదీష్ గౌడ్, ప్రవీణ్, విక్రమ్,కిరణ్,విద్యాసాగర్,రవీందర్రావు, బాబు, రవి, శ్రీనివాస్, బద్రి, లడ్డు, మాధవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలు ట్యాంపరింగ్ చేయడం సాధ్యం కాదు-దేవరకద్ర నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి మధుసూదన్ నాయక్

### కే.ఏ.పాల్ వేసిన పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేయడంతో ఈవిఎంలు ట్యాంపరింగ్ చేయడం సాధ్యం కాదని మరోసారి రుజువైంది



నవంబర్ 28,(నగరనిజం ప్రతినిధి)ఈవిఎంలపై ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఏ.పాల్ దాఖలు చేసిన ప్రజాహిత వ్యాజ్యాన్ని సుప్రీంకోర్టు ధర్మాసనం కొట్టి వేసింది.జస్టిస్ విక్రమ్ నాథ్,జస్టిస్ పి.బి.వరాల్ లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను పరిశీలించి,ఈవిఎంల ట్యాంపరింగ్‌కు సంబంధించిన వాదనలను తిరస్కరించింది.ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు మాత్రమే ఈవిఎంల విశ్వసనీయతను ప్రశ్నించడం తగదని స్పష్టం చేసింది.ఎన్నికల్లో గెలిచినప్పుడు ఈవిఎంల ట్యాంపరింగ్ గురించి ఎవరూ అనుమానం వ్యక్తం చేయరు.కానీ ఓటమి జరిగినప్పుడు మాత్రమే ట్యాంపరింగ్ జరిగిందని అనడం సరైన దృష్టికోణం కాదు.అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.ఈ తీర్పు.ఈవీఎంల విశ్వసనీయతకు మద్దతుగా,ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరగుతుందనడానికి రుజువుగా నిలుస్తుందని దేవరకద్ర నియోజక వర్గ ఎలేక్ట్రోల్ రిజిస్ట్రేషన్ ఆధికారి శ్రీ డి.మధుసూదన్ నాయక్ తెలిపారు.

# 167కె జాతీయ రహదారి పనులను పరిశీలించిన ఎల్లేని సుధాకర్ రావు



నాగర్ కర్నూల్ జిల్లా నవంబర్ 28 (నగర నిజంప్రతినిధి ఎర్రం నాగేంద్రం) కేంద్ర ప్రభుత్వ నిధులతో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నటువంటి 167కె జాతీయ రహదారి పనులను గురువారం పరిశీలించిన బిజెపి నాగర్ కర్నూల్ బీజేపీ జిల్లా అధ్యక్షులు, కొల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి ఎల్లేని సుధాకర్ రావు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముందుగా జాతీయ రహదారి పనులను ఒక పద్ధతి ప్రకారం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్వాలిటీ గా చేపడుతున్న కాంట్రాక్టర్ ఆర్ కె ఇన్ఫ్రా కీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. అంతే కాకుండా వారు మాట్లాడుతూ... కొల్లాపూర్ ప్రజలు ఎంతో కాలం నుంచి ఎదురుచూస్తున్నటువంటి జాతీయ రహదారి పనులు వేగంగా జరుగుతున్నాయని బిజెపి పార్టీకీ అవకాశం ఇవ్వనప్పటికీ నరేంద్ర మోడీ ప్రభుత్వం కొల్లాపూర్ కు జాతీయ రహదారిని సాంక్షన్ చేసిందని ఈ విషయాన్ని ప్రజలు గుర్తుకు తెచ్చుకోవాలని,అభివృద్ధి కావాలంటే బిజెపికి అవినీతి కావాలంటే కాంగ్రెస్ కు ఓటేయాలని,కాబట్టి ప్రజలు విజ్ఞతతో ఆలోచించి రాబోయే రోజుల్లో సరైన నిర్ణయం తీసుకోవాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు వివిధ మోర్చాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాగర్‌కర్నూల్ జిల్లా ఆప్యాయతలు అనురాగాలుకు నిలువైన నిలువుటద్దం డిఈఓ డా.గోవిందరాజులు



నాగర్ కర్నూల్ జిల్లా నవంబర్ 28 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) సుదీర్ఘకాలంగా నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి జిల్లాలో పనిచేయడం ఎంతో తనకి ఎంతో సంతృప్తినిచ్చిందని బదిలీపై వెళ్తున్న డిఇఓ గోవిందరాజులు అన్నారు. ఇటీవల నాగర్ కర్నూల్ డిఇఓ ను ప్రభుత్వం నారాయణపేట జిల్లాకు డీఈవోగా బదిలీ చేసిన విషయం తెలిసిందే. గురువారం నాగర్ కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి బాధ్యతల నుండి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను కలిసి రిలీవ్ అయ్యారు. కార్యాలయ సిబ్బంది డిఈఓ కార్యాలయంలో వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో విద్యాశాఖ అధికారులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, కార్యాలయ సిబ్బంది శాలువాలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.ఈ సందర్భంగా గోవిందరాజులు మాట్లాడుతూ...సమాజంలో ప్రతి వ్యక్తికి మెరుగైన విద్య అందినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల విద్యా పరిరక్షణ కోసం తనతోపాటు కృషి చేసిన జిల్లా ఉపాధ్యాయలోకానికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.ఇక్కడ పని చేసే అవకాశం రావడం, సమర్థవంతంగా, సుదీర్ఘ కాలంగా డిఇఓ గా పని చేసిన మధురస్మృతులతో బదిలీపై వెళ్లడం ఆనందంగా ఉందన్నారు. ఉపాధ్యాయులకు, కార్యాలయ సిబ్బంది రానున్న రోజుల్లో జిల్లా ఉపాధ్యాయులకు మరింత ఉత్తమ సేవలందించాలని ఆకాంక్షించారు.జిల్లా పరిధిలో పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్ర, ఉమ్మడి జిల్లాలో అత్యుత్తమ స్థానాలు సాధించడం, పలు ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు రూపొందించిన సైన్స్ కార్యక్రమాలతో జాతీయస్థాయిలో గుర్తింపు తేవడం, బదిలీలు, పదోన్నతులు, డీఎస్సీ నియామకాలు పారదర్శకంగా చేపట్టడం లాంటి ఎనో కార్యక్రమాలు తనకి ఎంతగానో సంతృప్తినిచ్చాయన్నారు.జిల్లా మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తనపై ఎంతో ఆప్యాయత కనబరిచారన్నారు. విధుల్లో సిబ్బంది ఎంతగానో సహకరించారన్నారు. జిల్లా అధికారులు, మీడియా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలకు విద్యార్థులకు డిఇఓ కృతజ్ఞతలు తెలిపారు.తాను ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో రాజీవ్ విద్యా మిషన్ అధికారిగా, ఉమ్మడి జిల్లా డీఈవోగా, వివిధ శాఖల్లో పనిచేసిన కాలంలో కూడా ఎలాంటి సంఘటనలు జరగకుండా, వివాదాలకు ఆస్కారం లేకుండా పనిచేయడం జరిగిందని ఆయన అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో దాదాపు 6 సంవత్సరాల కాలం పాటు జిల్లాలో ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు తనకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని, కానీ నాగర్ కర్నూల్ జిల్లా ఆప్యాయతలు, అభిమానానికి నిలువుటాద్దాం లాంటిదని, ప్రజలు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తనపై చూపిన అభిమానానికి జిల్లా నుండి బదిలీపై వెళ్తున్నందుకు కొంత మేరకు వ్యక్తిగతంగా తనకు బాధగా మాత్రమే ఉందన్నారు.ఈ సందర్భంగా కార్యాలయ అధికారులు సిబ్బంది వివిధ సంఘాల నాయకులు పలువురు మాట్లాడుతూ...సుదీర్ఘకాలం పాటు నాగర్ కర్నూల్ జిల్లా విద్యా అభివృద్ధికి తోడ్పాటు అందించడంలో కీలక పాత్ర పోషించారని, జిల్లాలో నిర్వహించిన బదిలీలు, పదోన్నతుల్లో ఎక్కడ ఎలాంటి తారతమ్యం భేదం లేకుండా నిర్వహించారని, మిగిలిన రెండు సంవత్సరాల ఉద్యోగ కాలం కూడా జిల్లాలో పనిచేసే రిటైర్డ్ అవుతారనే ఆశతో ఉన్నామని, వివిధ సంఘాల నాయకులు అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాను విద్యాపరంగా అత్యున్నత స్థానంలో నిలిచేలా కృషి చేశారని మాట్లాడిన వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గణాంక అధికారి మధుసూదన్ రెడ్డి, ఏసీ రాజశేఖర్ రావు, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్, సుజాత, సెక్టోరియల్ అధికారులు వెంకటయ్య, షర్ఫుద్దీన్, నూరుద్దీన్, మురళీధర్ రెడ్డి, శోభారాణి, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి పాండు, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు రామచంద్రరావు, విజయ్ కుమార్, రాజిరెడ్డి, మురళి, సురేందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నిరంజన్, మండల విద్యాధికారులు భాస్కర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దానయ్య, రాజేష్, ఆంజనేయులు, వెంకటయ్య, సురేందర్ రెడ్డి, ప్రైవేట్ స్కూల్స్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, కార్యాలయ అధికారులు సిబ్బంది శివ రత్నమ్మ, తిరుపతమ్మ, విష్ణు, వెంకటేశ్వర్లు శెట్టి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటు వజ్రాయుధం లాంటిది: జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ






నాగర్ కర్నూల్ జిల్లా నవంబర్ 28 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు బాధ్యతగా భావించి ఓటు హక్కును నమోదు చేసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ అన్నారు. గురువారం స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటరు నమోదుపై అవగాహన కల్పించేందుకు డిఆర్డిఏ అధికారులు నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులతో కలిసి రన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నుంచి శ్రీపురం చౌరస్తా వరకు రన్ నిర్వహించారు. అనంతరం నోడల్ అధికారి మాట్లాడుతూ.... 18 ఏళ్ల వయసుపై బడిన యువకులు ఓటు హక్కును పొందాలన్నారు. ప్రజలకు ఓటు అనేది ఒక వజ్రాయుధమన్నారు. ఓటుహక్కును రాజ్యాంగం మనకు కల్పించిన హక్కన్నారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ తహసిల్దార్ తబిత, ఎంపీడీవో కోటేశ్వరరావు, భాస్కర్ రెడ్డి డిఆర్డిఏ అధికారులు అరుణ దేవి సిబ్బంది పాల్గొన్నారు.

# వట్టినాగులపల్లిలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

**మూడు ఎకరాల్లో ఇళ్ల నిర్మాణానికి యత్నం**

రాజేంద్రనగర్, నవంబర్ 28 నగరనిజం : గండిపేట మండల పరిధిలోని వట్టినాగులపల్లిలో అక్రమ నిర్మాణాలను తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కూల్చివేశారు. విప్రోకు ఎదురుగా సర్వేనంబర్ 132లో సుమారు మూడెకరాలకు పైగా సర్కార్ స్థలం ఉంది. అందులో స్థానికులు రాత్రికి రాత్రే ఇళ్ల నిర్మాణం చేపట్టేందుకు బేస్‌మెంట్ నిర్మిస్తున్నారు.గోడలు నిర్మించి ఇళ్లు కట్టుకునేందుకు యత్నించగా తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్మాణాలను నేలమట్టం చేశారు. సర్కార్ జాగాల్లో నిర్మాణా లు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ హెచ్చరించారు. ఇక్కడ ఎకరం స్థలం విలువ సుమారు 50 కోట్లు ఉంటుం ది. ధరలు భారీగా పెరగడంతో సర్కార్ స్థలాలపై అక్రమార్కుల కన్ను పడింది. ఈ నేపథ్యంలోనే మూడు ఎకరాల స్థలంలో ఇళ్ల నిర్మాణాలను ప్రారంభించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# సమగ్ర సర్వే ఆన్లైన్ డేటా నమోదులో పొరపాట్లకు తావివ్వకండి: జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లా నవంబర్ 28 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) ఆన్లైన్ పూర్తి అయిన సర్వే పత్రాలను అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలి. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉపాధి, కులగణన, సమగ్ర సర్వే ఆన్ లైన్ డేటా ఎంట్రీ ని ఎలాంటి తప్పులకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం తెలకపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొనసాగుతున్న సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను కలెక్టర్ సునిశితంగా పరిశీలించారు. డేటా ఆపరేటర్లు తప్పులు లేకుండా కుటుంబ వివరాలను ఎంట్రీ చేయాలని సూచించారు. తెలకపల్లి మండలంలో 14,891 కుటుంబాలకు నిర్వహించిన సర్వే పత్రాలలో, ప్రతిరోజు 1500 సర్వే పత్రాలను ఆన్లైన్ నమోదు చేస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాసులు కలెక్టర్ కు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....డేటా ఎంట్రీ చేసేటప్పుడు ఎన్యుమరేటర్ తప్పని సరిగా దగ్గర ఉండి నమోదు చేయించాలని అన్నారు. సర్వే డేటా ఎంట్రీ లో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రతి కుటుంబ వివరాలను క్షుణ్ణంగా, సజావుగా ఆన్లైన్ లో నమోదు చేయాలని డేటా ఆపరేటర్లకు దిశ నిర్దేశం చేశారు. ఈప్రక్రియ పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో తాహసిల్దార్ లకు సూచించారు.తెలకపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో సర్వే కు సంబంధించిన డేటా ఎంట్రీ పూర్తి చేసిన పత్రాలు స్ట్రాంగ్ రూమ్ లో చాలా జాగ్రతగా బాక్స్ లో భద్రపరిచిన వాటిని కలెక్టర్ పరిశీలించారు. డేటా ఎంట్రీ పూర్తి అయిన సర్వే పత్రాలను అత్యంత జాగ్రత్తగా భద్రపరచాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తెలకపల్లి తహసిల్దార్ జాకిర్ అలీ, తెలకపల్లి ఎంపీడీఓ శ్రీనివాసులు సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

# తెలకపల్లి బిసి బాలుర గురుకుల పాఠశాలలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నాగర్ కర్నూల్ జిల్లా నవంబర్ 28 (నగరనిజంప్రతినిధి ఎర్రం నాగేంద్రం) విద్యార్థులు చదువుల్లో రాణిస్తేనే భవిష్యత్తులో ఉజ్వల భవిత అందుతుందని, రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం తెలకపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, వంటగది, డైనింగ్ హాల్, స్టోర్ రూమ్లను, వంట వండే పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో సంభాషించారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన సదవకాశాలను సద్వినియోగం చేసుకొని ప్రతి విద్యార్థి బాగా చదువుకోవాలని, చదువుకుంటేనే భవిష్యత్తులో ఉజ్వల భవిత అందుతుందని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకుఇబ్బందుల్లేకుండా మౌలిక వసతులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. మోను ప్రకారం భోజనం అందించాలన్నారు.గురుకులానికి వచ్చే బియ్యాన్ని ముందుగానే పరిశీలించి నాణ్యతగా ఉంటేనే తీసుకోవాలని, బియ్యంలో పురుగులు, రాళ్లు ఉంటే వెంటనే తిరిగి పంపించాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెంపునకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట తెలకపల్లి తహసిల్దార్ జాకీర్ అలీ, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# కోట్పల్లి మండల కేంద్ర్రంలో మెడిస్టార్ హాస్పిటల్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్

## గడ్డం ప్రసాద్ కుమార్







నగర నిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 28:వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం కోట్ పల్లి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్గడ్డం ప్రసాద్ కుమార్చేతుల మీదుగా మెడిస్టార్ హాస్పిటల్ ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హాస్పిటల్ లోఅన్ని వసతులతో పేషెంట్స్ కువైద్య సేవలు అందించనున్నట్లు వివరించారు. హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలోతాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి దారాసింగ్, పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్ కుమార్,కోట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, డాక్టర్లుస్వామిదాస్, శివ మోహన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్, వికారాబాద్, తాండూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాల బాత్రూమ్లకు సొంత ఖర్చుతో మరమ్మతులు చేసిన కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్



షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 28 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ వాడలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్ సొంత ఖర్చుతో ప్రాథమిక పాఠశాల స్కూల్ బాత్రూమ్లకు మరమ్మతులు చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైమరీ స్కూల్ లో విద్యార్థులకు బాత్రూమ్స్ ప్రాబ్లం ఉండడం వల్ల తమ దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి సొంత కర్చులతో విద్యార్థులకు బాత్రూమ్లకు మరమ్మతులు .ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింత సాయి తేజేశ్వర్, పాల్గొన్నారు.

# కొత్తూరులో నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 28 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ దగ్గర ప్రేమ్ కుమార్ నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో యువ నాయకుడు శివచారి,అనిల్, నాగరాజు,వరుణ్,చరణ్, పాల్గొన్నారు.**

# కరాటే శిక్షణ పొందిన వాళ్లకు పత్రాలను అందజేసి సన్మానించిన సినీహీరో కరాటే సుమన్



షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 28 నగరనిజం కరాటే తోనే విద్యార్థులకు, యువతకు శారీరకంగా మానసికంగా ఎంతో ఉపయోగపడుతాయని సినీహీరో, కరాటే కింగ్ సుమన్ తెలిపారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ అధ్వర్యంలో కుంగ్ ఫు విద్యార్థులు హైదరాబాద్ లో సినీహీరో సుమన్ ను కలిశారు. అహ్మద్ మాస్టర్ హీరో సుమన్ ను శాలువా, పూలమాల తో సత్కరించారు. ఈ సందర్భంగా కుంగ్ ఫు విద్యార్థులకు హీరో సుమన్ సర్టిఫికెట్ లు అందజేసి అభినందనలు తెలియజేశారు. కుంగ్ ఫు లో మంచి ప్రావీణ్యం సంపాదించి తల్లిదండ్రులకు,ఊరికి, రాష్ట్రనికి, దేశానికి మంచి పేరు తేవాలని తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కోసం స్థల పరిశీలన మున్సిపల్ కౌన్సిలర్ హేమా దేవేందర్ ముదిరాజ్



షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 28 నగర నిజం కొత్తూరు ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రాన్ని మండల కేంద్రంలోకి మార్చలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వినతి పత్రాన్ని అందజేసిన కౌన్సిలర్ హేమాదేవేందర్ ముదిరాజ్,. వెంటనే స్పందించిన మంత్రి సత్వరమే పి హెచ్ సి ని మండల కేంద్రానికి మార్చాలని అధికారులను ఆదేశించారు. దీంతో గురువారం జిల్లా స్థాయి అధికార యంత్రాంగం మండల కేంద్రంలో పర్యటించారు. పిహెచ్ సి ఏర్పాటు కోసం అనువైన స్థలాలను పరిశీలించారు.మున్సిపల్ కౌన్సిలర్ హేమా దేవేందర్ ముదిరాజ్ వీరికి మండల కేంద్రంలో అక్కడక్కడ ఉన్న ప్రభుత్వ స్థలాన్ని చూపించారు.ప్రస్తుతం మండల కేంద్రానికి దూరంగా ఉన్న పీహెచ్ సికి వెళ్లాలంటే గర్భిణులు,మండల ప్రజలు, స్థానికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని వీలైనంత తొందరగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మండల కేంద్రంలోకి మార్చాలని అధికారులను కౌన్సిలర్ కోరారు.దీంతో డిఎంహెచ్ఓ డా.బి వెంకటేశ్వరరావు, డిప్యూటీ డి ఎం హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి, సానుకూలంగా స్పందించారు., ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా. హరికిషన్ హెల్త్ ఎడ్యుకేటర్ జె శ్రీనివాస్,సిహెచ్ఓ నాగేశ్వర్ పాల్గొన్నారు.

# డెక్కన్ చాయ్ శశాంక్కు అభినందనలు తెలిపిన మిత్ర బృందం



షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 28 నగర నిజం ఫరూక్ నగర్ మండల పరిధిలోని లింగారెడ్డిగూడెం వద్ద నూతనంగా ప్రారంభించిన "డెక్కన్ చాయ్" శశాంక్ కు అభినందనలు తెలిపిన మిత్ర బృందం.. జర్నలిస్ట్ కేపీ, మాజీ ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి, కొత్తపేట ఉస్మాన్, యువనేతలు మధు, ఆదిత్య రెడ్డి, డెక్కన్ చాయ్ నిర్వాహకులు శశాంక్, మల్లేష్, శ్రీశైలంలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు రాఘవేందర్ గౌడ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి కండువాతో సన్మానించారు.

## పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించండి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్ రెడ్డి



షాద్ నగర్ ప్రతినిధి నవంబర్ 28 నగర నిజం పట్టణంలో నూతనంగా ఆదిత్య హాస్పిటల్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర అవతరణ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ లంచనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుంధర్ రెడ్డిలతో కలసి ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుండి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,ఆయన కోరారు ,ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాబర్ అలీ ఖాన్,మురళీ మోహన్(అప్పి),శ్రీకాంత్ రెడ్డి, నెహ్రూ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరులో పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కడంపల్లి శ్రీనివాస్ గౌడ్




షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 28 నగర నిజం కొత్తూరు మండల చౌరస్తాలో మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతిని మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి బాతుక దేవేందర్ యాదవ్,కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశంలో మహాత్మ బిరుదు పొందిన ఒకేఒక్కరు పూలే అని అన్నారు.భారతదేశ మొట్టమొదటి సామజిక విప్లవకారుడని అన్నారు. మహిళల విద్యకోసం, సమానత్వం కోసం, అంటరానితన నిర్మూలన కోసం,మత మౌఢ్యాన్ని పారద్రోలి చైతన్యం కలిగించి, దేశంలో స్త్రీలకొరకు పాఠశాలలు స్థాపించిన మొట్ట మొదటి వ్యక్తి పూలే అని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ డోలి రవీందర్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణయ్య యాదవ్,కౌన్సిలర్స్ మాదారం నరసింహ గౌడ్, సోమ్లా నాయక్,అనిత శ్రీనివాస్ గౌడ్,మాధవి గోపాల్ గౌడ్,బ్యాగరి ప్రసన్న లత యాదయ్య,మాజీ మండల అధ్యక్షుడు పెంట నోళ్ళ యాదగిరి,యువ నాయకుడు శివ చారి,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రవి నాయక్, ఎరుకలి విష్ణుమూర్తి,శ్రీను ముదిరాజ్,జోగు బాలరాజ్, బండి కృష్ణ,నరేష్,జంగా గళ్ళ ప్రవీణ్,రాజశేఖర్, మల్లేష్,సాయి, తదితరులు పాల్గొన్నారు.

## బండోని గూడ - మద్దూరు రోడ్డు వేయించాలని వినతి పత్రం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందజేసిన బండోనిగూడ కాంగ్రెస్ పార్టీ నాయకులు



షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 28 నగర నిజం నందిగామ మండలం బండోని గూడ గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పసుల బుచ్చయ్య సమక్షంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలిసి ఎమ్మెల్యే వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బండోని గూడెం నుండి మద్దూరు వరకు 680 మీటర్ల పొడుగున్న రహదారి అస్తవ్యస్తంగా మారిందని వాహనాలు తిరగలేని నడవలేని దుస్థితికి చేరుతుందని వెంటనే రోడ్డు పనులు చేపట్టే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని గ్రామస్తులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వినతి పత్రం సమర్పించారు. సమస్యను తెలుసుకున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.. మద్దూరులో అప్పటి మంత్రి టిఆర్ఎస్ పార్టీకి చెందిన జగదీశ్వర్ రెడ్డి ఆయన ఫామ్ హౌస్ కోసం ఎంతో మట్టి మన నియోజకవర్గం నుండి తరలించుకుపోయాడని, ఆయనకు దగ్గరుండి ఇక్కడి నాయకులు అప్పటి ప్రజాప్రతినిధులు కొమ్ముకాసి మట్టిని అప్పట్లో పంపించారని, అయితే గంపెడు మట్టి కూడా పోయకపోవడం రోడ్డును బాగు చేయకపోవడం వారి స్వార్ధానికి నిదర్శనమని ఎమ్మెల్యే విమర్శించారు. గంపెడు మట్టి పూసి ఉంటే మాజీ మంత్రిగారి ముల్లె పోయేదా అని ఎమ్మెల్యే శంకర్ ప్రశ్నించారు. గత ప్రభుత్వం పనులు చేస్తామని చెప్పి కొబ్బరికాయలు కొట్టి పబ్బం గడుపుకుందని పనులు మాత్రం చేపట్టలేదని ప్రజలకు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదని ఎమ్మెల్యే విమర్శించారు. తప్పకుండా బండోని గూడెం నుండి మద్దూరు వరకు రీబిట్ రోడ్డును అతి త్వరలోనే రోడ్డును వేయిస్తానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బండోనిగూడ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జట్ట శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జాలగూడెం రాజు, మరియు జాలగూడెం ఆంజనేయులు, టీచర్ పాండు, పశువుల పాండు, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# షాద్‌నగర్ పట్టణంలో ఘనంగా కార్తీక మాస కోటి దీపోత్సవ కార్యక్రమం పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి




షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 28 నగర నిజం షాద్ నగర్ చరిత్రలోనే అద్భుతమైన కోటి దీపోత్సవ కార్యక్రమం జరిగిందంటూ, అత్యంత పవిత్రమైన కార్తీక మాసంలో కోటి దీపోత్సవ కార్యక్రమంలో నేను పాల్గొనడం, కార్తీక మాసం శుభ సందర్భంగా శివాభిషేకం చేయడం అదృష్టంగా భావిస్తున్నాను అంటూ, కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన హాజిపల్లి నివాస్ శ్రీనివాస్ దంపతులకుఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. షాద్నగర్ పట్టణంలోని ఆకుల మానయ్య గ్రౌండ్లో హాజిపల్లి గ్రామానికి చెందిన నివాస్ శ్రీనివాస్ దంపతులు కార్తీక మాస కోటి దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కోటి దీపోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి పాల్గొని మొదటగా ఆదిదేవతలు కొలువైన గోమాతకు పూజ కావించి, అనంతరము జరిగిన శివ రుద్రాభిషేకంలో కాశీ నుండి తెచ్చిన శివలింగానికి రుద్రాభిషేకము నిర్వహించి, పాలమూరు వాస్తవ్యుడైన గౌరవయ్య స్వామి అనుగ్రహ భాషణం విని, కోటి దీపోత్సవ కార్యక్రమంలో మొదటగా జ్యోతి ప్రజ్వలన గావించి మొత్తం కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తిలకించారు. పూర్తి భక్తి పరవశంతో సాగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మొదటి నుండి చివరి వరకు పూర్తి భక్తి పారవశ్యంలో చలిని సైతం పక్కకు నెట్టి ఆ భగవంతునిపై తనకున్న భక్తి ప్రపత్తులు చాటుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తో పాటు పట్టణ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మామిడిపల్లి ఎంపిటిసి కట్న మాదవి రవిందర్, ఈదులపల్లి మాజీ సర్పంచ్ పట్వారి శ్రవణ్, పుర ప్రముఖులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.


# హాస్పిటల్స్ నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పు

**అబారషన్ జరిగినట్టు తెలిస్తే హాస్పిటల్స్ సీజ్ చేస్తాం**

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి హెచ్చరిక**








ఖమ్మం /నగర నిజం ప్రతినిది/ ఖమ్మం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి కొత్త బస్టాండ్ సమీపంలో గల అజెయ్ ఆర్ఎంపి ఆసుపత్రి ని ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ (6) బెడ్స్ ను ఏర్పాటు చేసి ఇష్టా రీతిన వచ్చి రాని వైద్యాన్ని అందించటం జరుగుతుంది అని గమనించి ఆర్ఎంపి ని మందలించి అట్టి ఆసుపత్రి సీజ్ చేయటం జరిగింది. పక్కనే ఉన్న మెడికల్ షాప్ నందు మందులను పరిశీలించి ఫ్రిజ్ లో ఉన్న వాటిని చూసి మెడికల్ షాప్ ఈ విదంగానేనా నడిపేది ఇష్టం వచ్చినట్లు అర్హులైన డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల అమ్మి నడిపితే డ్రగ్ ఇన్స్పెక్టర్ ద్వారా ముయిస్తానని హెచ్చరించారు. తదనంతరం ప్రక్కనే ఉన్న ఆర్జెఆర్ హెర్బల్ క్లినిక్ తనిఖీ చేసి రోగులతో మాట్లాడి హొమియో వైద్యమే చేయాలని ఆలోపతిక్ వైద్యం అందిస్తే చర్యలుంటాయని హెచ్చరించారు డబ్బు కోసం ఇష్టా రీతిని పరీక్షలు మందులు చికిత్సలు చేయరాదని మానవతా దృక్పథంతో వైద్య సేవలందించి నిరుపేదలను కాపడాలని అన్నారు. తరువాత మయూరి ఆసుపత్రి లో అబార్షన్లు జరుగుతున్నాయానే కంప్లైంట్ మీద తనిఖీ లు చేశారు. ఆపరేషన్ థియేటర్ ల్యాబ్ మందుల షాప్ లను తనిఖీ జరపారు. పిజి చెయ్యకుండానే బోర్డు ఎలా పెడతారని హెచ్చరించారు. సంజాయాషి కొరకు ఆదేశించారు రిజిస్టర్లను పరిశీలించి నియమ నిబంధనలు పాటించకపోతే ఇష్టా రీతిన అభార్షన్లు జరిపినట్లు ఈ సారి కంప్లైంట్ వస్తే ఆసుపత్రిని మూసి వేస్తానని హెచ్చరించారు జిల్లాలో గల ప్రైవేట్ ఆసుపత్రులు నియమ నిబంధనలు పాటిస్తూ నడపాలని అనవసర టెస్టులు ఇబ్బడి ముబ్బడిగా మందులు చికిత్సలు అందిస్తున్నారని ప్రజల నుండి కంప్లైంట్స్ వసున్నాయని ఈ తీరు మారాలని పేద ప్రజలకు వైద్యాన్ని అమ్మి సొమ్ము చేసుకోవద్దని మానవతా దృక్పథంతో సేవలు అందించాలని ధనార్జనే ధ్యేయంగా ప్రైవేట్ ఆసుపత్రులు నడపటం మంచిది కాదని మంచి సేవలు అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో సహకరించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో డీప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సైదులు డాక్టర్ చందునాయక్ డాక్టర్ రామారావు సాంబశివరెడ్డి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రిపోర్టర్ బంటారం మానస బాలరాజ్ గౌడ్ కుమారుడు బంటారం యశ్వంత్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు




షాద్నగర్ ప్రతినిధి నవంబర్ 28 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీ కేంద్రంలోని బంటారం మానస బాలరాజ్ గౌడ్, కుమారుడు బంటారం యశ్వంత్ గౌడ్ జన్మదిన వేడుకలు తొమ్మిదో వార్డ్ కౌన్సిలర్ మాదారం నరసింహ గౌడ్ మనుమడు బంటారం యశ్వంత్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా పూల మాలలతో శాలువాలతో ఘనంగా సన్మానం చేసి అయ్యప్ప స్వాములకు అల్పాహారం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సోమ్లా నాయక్, కొండ రెడ్డి విష్ణుమూర్తి, వీరమ్మని శ్రీను, కిరణ్ గుప్తా, వడ్ల విట్టల్ చారి, ఈదులపల్లి నరసింహ గౌడ్, ఎలక్ట్రిషన్ బాలు గౌడ్, ఎయిర్టెల్ మల్లేష్, ఫోటోగ్రాఫర్ గోపాల్ నాయక్, వంశి గౌడ్, ఉమేష్ చంద్ర గౌడ్, చేతన్ గౌడ్, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్వీ స్టేట్ సెక్రటరీ ప్రశాంత్ అరెస్ట్

**సీవీఆర్ కాలేజీ యాజమాన్యానికి బెదిరింపులు**

**24 రోజుల రిమాండ్ విధించిన న్యాయమూర్తి**

రాజేంద్రనగర్, నవంబర్ 28: సీవీఆర్ కాలేజీ యాజమాన్యంపై బెదిరిం పులకు పాల్పడిన బీఆర్ఎస్వీ స్టేట్ సెక్రటరీ నాగారపు ప్రశాంత్‌ను నార్సింగి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం నాగారం ప్రశాంత్ సీవీఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో అడ్మిషన్ల కొరకు చట్టవిరుద్ధంగా డిమాండ్ చేశాడని ఈనెల 16న సాయంత్రం కాలేజీ మేనేజర్ శ్రీపతి నారాయణరెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు.కేసు నమోదు చేసిన నార్సింగి పోలీసులు గురువారం ఫిలింనగర్ పీఎస్ పరిధిలో ప్రశాంత్‌ను అరెస్ట్ చేసి రాజేంద్రనగర్‌లోని కోర్టులో జడ్జి ఎదుట హాజరుపరిచారు. న్యాయమూర్తి ప్రశాంత్‌కు 24 రోజుల రిమాం డ్ విధించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీపై, రేవంత్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేయడం సరికాదు



నారాయణపేట,నవంబర్ 28,( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోనినర్వ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బీసం చెన్నయ్య సాగర్ అధ్యక్షతన నిర్విహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు.నిన్న మఖ్తల్ నియోజకవర్గంలోని నర్వ మండలంలో, మరియు నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీపై, రేవంత్ రెడ్డి గారిపై, అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము.మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి గారు, వారి పార్టీకి చెందిన నాయకులు, మాగనూర్ మండలంలో మద్యాన బోజనానికి సంబంధించిన విషయాన్ని పూర్తిగా రాజకీయం చేస్తూ, రాజకీయ పబ్బం గడపడానికి ప్రయత్నాలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకుల తీరును ఖండిస్తున్నాము. మఖ్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకానికి సంబంధించి, భూత్పూర్ రిజర్వాయర్ నుంచి నీటిని ఎత్తిపోసే విషయంలో ప్రజలను బిఆర్ఎస్ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారు. గత పది సంవత్సరాలు అదికారంలో ఉన్న బిఆర్ఎస్ నాయకులు నర్వ మండలానికి, మఖ్తల్ నియోజకవర్గానికి ఒక్క సాగునీటి ప్రాజెక్టు తీసుకురాకుండా, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సాగునీరు అందించే మఖ్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని వ్యతిరేకిస్తూ,కాంగ్రెస్ పార్టీపై ఓర్వలేక పోతున్నారు.బిఆర్ఎస్ నాయకులు వారి స్థాయిని మరచిపోయి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిపై, ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి గారిపై మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము.శాంతియుతంగా ఉండే నర్వ మండలాన్ని బిఆర్ఎస్ కలుషితం చేస్తుంటే,చూస్తూ ఊరుకోమని భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే కటినంగా వ్యవహరించాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నాము.ఈకార్యక్రమంలో మండల నాయకులు, వివిధ గ్రామాల అధ్యక్షులు, కార్యకర్తలతో కలిసి మీడియాతో మాట్లాడిన డిసిసి జనరల్ సెక్రటరీ నాగన్నగారి శ్రీనివాస్ రెడ్డి

# ఘనంగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



నగరనిజం తాండూర్ ప్రతినిధి నవంబర్ 28 :వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు హబీబ్లాలా ఆధ్వర్యంలో.. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అభిమానులు, నాయకులు, కార్యకర్తల మధ్యన కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఎమ్మెల్యే టిఆర్ఆర్ ప్రజల సంక్షేమం కోరే ప్రజా నాయకుడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మరిన్ని అభివృద్ధి పనుల కోసం నిధులు వెచ్చించి.. వికారాబాద్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి పరచాలని విన్నవించారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రవికుమార్, సయ్యద్ ఖాజీ, మతిన్, భాస్కర్, టిపిసిసి తాండూరు నియోజకవర్గ సోషల్ మీడియా ఇంచార్జ్ ఓవైస్, సాదిక్, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నుండి మధ్యాహ్నం భోజనం బాక్సులు తెచ్చుకుంట విద్యార్థులు



నారాయణపేట,నవంబర్ 28,( నగర నిజం ):నారాయణపేట జిల్లాలోని మాగనూరు మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫుడ్ ఫైజన్ సంఘటనతో గురువారం నాడు పాఠశాల విద్యార్థులు వారి వారి ఇండ్ల నుండి మధ్యాహ్న భోజనం బాక్సులను తెచ్చుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాల వద్ద విద్యార్థుల కోసం మధ్యాహ్న భోజనం ను విద్యార్థులు స్వీకరించడం లేదు. విద్యార్థులు తమ ఇంటి నుండే మధ్యాహ్న భోజనం బాక్స్ లను తెచ్చుకుంటున్నారు.

# కీ.శే. గిర్మని యాదగిరి దశదిన కర్మ జ్ఞాపకార్థ సభ



మేడ్చల్ నవంబర్ 28 (నగర నిజం) కీ.శే.గిర్మాని యాదగిరి దశ దిన కర్మ జ్ఞాపకార్థ సభని వారి స్వగృహమున గురువారం రోజు ఘనంగా నిర్వహించారు ఇట్టి కార్యక్రమాన్ని గోపాల్ దాస్ భజన మండలి వారు ప్రత్యేక భజన పాటలతో కుటుంబ సభ్యులను బంధుమిత్రులను ఆకట్టుకునే విధంగా ఘనంగా నిర్వహించారు వీరు ఆలపించిన భజన పాటలను విని కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శోకసముద్రంలో మునిగిపోయారు ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన గోపాల్ దాస్ భజన మండలిని అక్కడివారు గొప్పగా కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎన్ వై అశోక్, గోపాల్ దాస్ భజన మండలి బృందం,యాదగిరి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు

# శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా బంగారం, వింత జంతువులు పట్టివేత

**నిందితులను అదుపులోకి తీసుకున్న కస్టమ్స్ అధికారులు**

**కేరళలోని కోజికోడ్, బ్యాంకాక్ నుండి హైదరాబాద్ వచ్చిన నిందితులు**





రాజేంద్రనగర్, నవంబర్ 28(నగరనిజం ప్రతినిధి): రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ విమానాశ్రయంలో భారీగా బంగారం తో పాటు వింత జంతువులు పట్టుబడ్డాయి. కేరళ తోపాటు బ్యాంకాక్ నుండి హైదరాబాద్ వచ్చిన ఇద్దరు ప్రయాణికుల నుండి పెద్ద మొత్తంలో బంగారం స్వాధీనం చేసుకోవడంతో పాటు మూడు వింత జంతువులను స్వాధీనం చేసుకున్నట్లు కస్టమ్స్ అధికారులు గురువారం రాత్రి ప్రకటించారు. కస్టమ్స్ అధికారుల కథనం ప్రకారం.... కేరళ లోని కోజికోడ్ నుండి ఇండిగో విమానంలో హైదరాబాద్ వచ్చిన ఓ ప్రయాణికుడి నుండి 933 గ్రాముల బంగారు బిస్కెట్లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన బంగారం విలువ 73.89 లక్షలకు పైగా ఉంటుందని కస్టమ్స్ అధికారులు వెల్లడించారు. మరోవైపు బ్యాంకాక్ నుండి హైదరాబాద్ వచ్చిన మరో ప్రయాణికుడు మూడు వింత జంతువులను తీసుకొని వస్తూ శంషాబాద్ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులకు అడ్డంగా దొరికిపోయాడు. ఈ మేరకు నిందితుడు వద్ద నుండి మూడు వింత జంతువులను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ప్రకటించారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# సముద్రంలో సింఘం-2 సీన్ రిపీట్



కాకినాడ నవంబర్ 28 (నగరనిజం ) కాకినాడ నుంచి పశ్చిమ ఆఫ్రికా నౌకలో పేదల బియ్యం. సముద్రంలోకి వెళ్లి తనిఖీ చేసిన కాకినాడ కలెక్టర్. 'స్టెల్లా ఎల్' షిప్‌లో 640 టన్నుల పీడీఎస్ బియ్యం గుర్తింపు. పేదల బియ్యం(పీడీఎస్) అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడటంలేదు. కాకినాడ పోర్టు ద్వారా అడ్డదారిన విదేశాలకు తరలిపోతూనే ఉన్నాయి. ఇక్కడి యాంకరేజి పోర్టులో కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పశ్చిమ ఆఫ్రికా వెళ్లేందుకు సిద్ధమైన స్టెల్లా ఎల్ నౌకలో 640 మెట్రిక్ టన్నుల పేదల బియ్యాన్ని గుర్తించారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు ఈ సోదాలు చేపట్టారు. బార్జిలు నిలిపే ప్రాంతం నుంచి సముద్రంలో గంటపాటు ఓడలో కలెక్టర్ ప్రయాణించారు. 'స్టెల్లా- ఎల్' నౌక ఉన్న ప్రాంతానికి పోలీసు, పోర్టు, మెరైన్, రెవెన్యూ, పౌరసరఫరాల బృందంతో చేరుకున్నారు. నౌకలోని ఐదు గదుల్లో (హేచెస్) నిల్వ ఉంచిన బియ్యం నిల్వల నమూనాలు సేకరించారు. 3, 5 గదుల్లోకి దిగి ప్రత్యక్షంగా నిల్వలు పరిశీలించారు. అనుమానం ఉన్నవాటిని అక్కడికక్కడే రసాయనాలతో పరీక్షించారు. 52 వేల టన్నుల సామర్థ్యం ఉన్న నౌకలో 38 వేల టన్నుల బియ్యం లోడయ్యిందని.. అందులో 640 టన్నులు పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించామని కలెక్టర్ విలేకర్లకు తెలిపారు. గతంలో పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సీజ్ చేసిన పేదల బియ్యాన్ని ఇటీవల బ్యాంకు గ్యారంటీతో విడుదల చేశామని, పట్టుకున్న బియ్యం నిల్వలు అలాగే ఉన్నాయని అనిపిస్తోందన్నారు. అక్కడున్న మిగిలిన నిల్వలు బాయిల్డ్ రైస్‌గా పేర్కొన్నారు. పీడీఎస్ బియ్యంపై రసీదులు తనిఖీ చేశాక నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.కాకినాడ కేంద్రంగా బియ్యం అక్రమ రవాణా సమాచారంతో గత 2 రోజులుగా తనిఖీలు సాగుతున్నాయి. సోదాల్లో స్వాధీనం చేసుకున్నది పేదల బియ్యమే అని అధికారులు చెబుతున్నా అక్రమాలపై పూర్తిస్థాయి స్పష్టత లేదు. రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ సుధీర్ మంగళవారం రాత్రి కరప మండలం నడకుదురులోని గోదాములో ఆకస్మిక తనిఖీలు చేసి ఐదు లారీల్లోని బియ్యాన్ని సీజ్ చేశారు. తెలంగాణ నుంచి వచ్చిన ఓ లారీలో పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించి నమూనాలను పరీక్షలకు పంపారు. గురువారం కలెక్టర్ ఆధ్వర్యంలో పోర్టులో సోదాలు సాగాయి. ఈ రెండుచోట్లా పట్టుకున్నది ఇటీవల బ్యాంకు గ్యారంటీతో విడుదలైన పేదల బియ్యమే అనే అభిప్రాయం వినిపిస్తున్నా..ఆ ముసుగులో సరకు తరలిపోతోందన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.పోర్టు బార్జిలోనూ పేదల బియ్యంలభ్యం అయ్యాయి. కాకినాడ పోర్టు నుంచి విదేశాలకు బియ్యం ఎగుమతి చేసే నౌకలోకి ఎక్కించేందుకు వెళ్తున్న బార్జి ఐవీ0073లో 1,064 టన్నుల బియ్యం నిల్వలను అధికారులు బుధవారం రాత్రి గుర్తించారు. ఇవి లావణ్, సాయితేజ ఎక్స్‌పోర్ట్స్‌కు చెందినవిగా తేలింది. వీటి నమూనాలు పరీక్షిస్తే పీడీఎస్ ఆనవాళ్లు ఉన్నాయని చెప్పారు. ఇటీవల బ్యాంకు గ్యారంటీతో విడుదలచేసిన పీడీఎస్ నిల్వలని చెబుతున్నారని, పత్రాలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని డీఎస్‌వో ప్రసాద్ తెలిపారు.

# యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న బీజేపీ నేత కొండా పరమేష్ గౌడ్

### కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్న పరమేష్ గౌడ్





రాజేంద్రనగర్, నవంబర్ 28(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ బీజేపీ సీనియర్ నేత కొండా పరమేష్ గౌడ్ చారిత్రక యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. పవిత్ర కార్తీక మాసం నేపథ్యంలో గురువారం రాత్రి కుటుంబ సమేతంగా ఆయన లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పవిత్ర కార్తీక మాసంలో లక్ష్మీనరసింహస్వామి ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని పరమేష్ గౌడ్ ప్రకటించారు. అన్నదాతలతో పాటు రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని లక్ష్మీ నరసింహ స్వామిని వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

# మాల మహానాడు మహా పాదయాత్రలో పాల్గొన్న బృందానికి

## పసుమాముల జై భీమ్ యూత్ అసోసియేషన్ పెద్దలు యువకులు మద్దతు తెలిపి చిరు సత్కారం





పెద్ద అంబర్ పేట్/నగరనిజం: పెద్ద అంబర్ పేట్ మున్సిపాల్టీ పసుమాముల గ్రామం నుంచి జై భీమ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, రిజర్వేషన్ వర్గీకరణ వద్దు కలిసి ఉండటం మేలు జాతీయ మాల మహానాడు అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాల మహానాడు మహా పాదయాత్ర ఖమ్మం జిల్లాలో భద్రాచలం నుంచి ప్రారంభం అయి డిసెంబర్ ఒకటి నాడు 1-12-2024 సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహ గర్జనతో ముగుస్తుంది. ఈ తరుణంలో మేడ్చల్ జిల్లా ఘట్కేసర్‌కి ఒక వెయ్యి కిలోమీటర్లు కాగా కాలినడకన వస్తున్నా తరుణంలో మా వంతుగాకి జాతీయ మాల మహానాడు వర్కింగ్ కన్వీనర్ సిహెచ్.నర్సింగ్ రావు అధ్వర్యంలో వారికి వారి బృందానికి పసుమాముల జై భీమ్ యూత్ అసోసియేషన్ పెద్దలు యువకులు మద్దతు తెలిపి చిరు సత్కారం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జై భీమ్ యూత్ పెద్దలు మాజీ యంపిటిసి సరిపల్లి నర్సింగ్ రావు , మాజీ వార్డు మెంబర్ సంగి బిక్షపతి , మాజీ కౌన్సిలర్ పసుమాముల పాడి జంగయ్య , బోయ రామచందర్ ,ఏల శ్రీనివాస్ బోయ వెంకటేష్ ,ఏల రాజు ,బందాం .శ్రీనివాస్ ,బల్లెం రామస్వామి , బోయ విజయ్ ,ఏల ప్రవిణ్ యూత్ నాయకులు బోయ శ్రావణ్ కుమార్,ఏల శ్రీశేలం ఏల.నాగరాజ్,పెరుకా శ్రీధర్ సరిపల్లి ప్రసాద్,ఏల మధుసూధన్,బోయ వినోద్ కుమార్ ఏల జంగయ్య,ఏల మధు,బోయ సాయి కిరణ్,ఏల భీమ రాజు,ఏల చక్రధర్,ఏల కార్తిక్,ఏల ప్రవచణ్,ఎస్ చందు, ఏల పవణ్ ఏల మల్లేష్,సంగి బన్నీ,ఏల, మనోజ్ ,ఏల చిన్ను,సంగి నిఖిల్, తదితరులు పాల్గొని వారి విలువైన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందిని అన్నారు.




# శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో

## శ్రీ గండూరి సత్యనారాయణ గురుస్వామి-అనురాధ దంపతులచే అన్న వితరణ కార్యక్రమం



కొయ్యలగూడెం/నగరనిజం: శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి అన్న వితరణ కార్యక్రమంలో భాగంగా 16వ రోజున అన్నా దాన వితరణ దాతలు శ్రీ గండూరి సత్యనారాయణ గురుస్వామి-అనురాధ దంపతులచే అన్న వితరణ కార్యక్రమం నిర్వహించబడినది ఈ యొక్క కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి సేవా ట్రస్ట్ అధ్యక్షులు మాచర్ల కృష్ణ గురు స్వామి కార్యదర్శి రవ్వ సంతోష్ కుమార్ గురు స్వామి గారు నల్లంకి శేఖర్ గురుస్వామి గారు టేకుల దామోదర్ గురుస్వామి గారు సామిడి శ్రీనివాస్ రెడ్డి గురుస్వామి డాకోజి శశికాంత్ గురుస్వామిగారు రచ్చ ఉపేందర్ గురుస్వామి గారు మరియు సన్నిధానం స్వాములు పాల్గొనడం జరిగినది.

# గ్రామస్తుల సహకారంతో పాఠశాల అభివృద్ధి కమిటీ ఏర్పాటు

### సమావేశంలో గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు..





మొయినాబాద్ నవంబర్ 28( నగర నిజం)మండల పరిధిలోని జడ్పీహెచ్ఎస్ చిలుకూరు పాఠశాలలో గ్రామస్తుల సహకారంతో పాఠశాల అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేశారు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ప్రధానోపాధ్యాయులు నర్సింలు సర్ పాఠశాలలో ఉన్నటువంటి చిన్న చిన్న సమస్యలను పరిష్కరించుటకు గాను గ్రామ పెద్దలకు చెప్పడంతో సానుకూలంగా స్పందించారు పాఠశాల అభివృద్ధి కమిటీ పేరుతో కమిటీని ఏర్పాటు చేసుకున్నారు ఆ కమిటీకి ప్రెసిడెంట్, జనరల్ సెక్రెటరీ,అడ్వైజర్స్ గా గ్రామ పెద్దలను ఎన్నుకోవడం జరిగింది... చిలుకూరు జడ్.పి.హెచ్.ఎస్ మున్ముందు మన పాఠశాల అభివృద్ధి కోసం మేము ఎంతగానో కృషి చేస్తామని, ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా మన చిలుకూరు పాఠశాల విద్యార్థులు మంచి మార్కులు సాధించాలని, విద్యార్థుల శారీర దారుడ్యానికి ఆటలు ఎంతో అవసరమని, అందుకు సంబంధించిన ఆటవస్తులను, ప్లే గ్రౌండ్, ఎస్. ఎస్. సి. విద్యార్థుల ప్రత్యేక తరగతులకు సంబంధించి స్నాక్స్ ఏర్పాటు చేస్తామని గురువారం జరిగిన పేరెంట్స్ టీచర్స్ సమావేశంలో గ్రామస్తులు మాట్లాడుతూ స్కూల్ పిల్లలకు సమస్యలు లేకుండా మా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు ఈ సమావేశంలో గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిలుకూరులో మార్మోగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ

### ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ స్వామి





మొయినాబాద్ నవంబర్ ,28 (నగర నిజం)స్వామి శరణం అయ్యప్ప శరణం శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప నామ స్మరణతో చిలుకూరు గ్రామం మార్మోగింది గురువారం మండల పరిధిలోని చిలుకూరు లో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు సిఎస్ రంగరాజన్ స్వామి పాల్గొన్నారు ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత లభిస్తుందని ఆయన కోరారు అయ్యప్ప మహా పడిపూజను నరసింహ గౌడ్ గురు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు చిలుకూరు గ్రామానికి చెందిన జొన్నాడ యాదయ్య ముదిరాజ్, కుమారుడు అఖిలేష్ ముదిరాజ్ స్వామి, ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజను గురు స్వామితో మంత్రో చరణాల మధ్య అయ్యప్ప మహా పడిపూజను ఘనంగా నిర్వహించారు ఈ పూజలో ముందుగా గణపతి హెూమం గణపతి పూజ కుమారస్వామి పూజతో పాటు అయ్యప్ప స్వామికి పూజ నిర్వహించి పూలు పండ్లు నూతన వస్త్రాలు నైవేద్యాన్ని సమర్పించారు అనంతరం అయ్యప్ప పాటలు మాల ధరించిన అయ్యప్ప స్వాములను నృత్యాలతో ఆడుతూ పాడుతూ భక్తిశ్రద్ధలతో చిలుకూరు గ్రామంలో అయ్యప్ప నామ స్మరణతో మార్మోగింది దీంతో చిలుకూరులో అయ్యప్ప నామస్మరణతో పాటు ఆట పాటలు నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి 41 ఒక రోజు మండల పూజను నిర్వహిస్తారు గురువారం మహా పడిపూజ లో ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని ఆధ్యాత్మిక చింతనతో మనిషికి ప్రశాంతత దొరుకుతుందని భక్తులకు స్వామివారి దర్శనంతో పాటు తీర్థప్రసాదాలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిలుకూరు అయ్యప్ప స్వాములు ఇతర గ్రామాల స్వాములు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
**RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE**

# శ్రీ స్వామి నారాయణ గురుకుల విద్యార్థులు ప్రపంచస్థాయి క్రీడాకారులుగా ఎదగాలి

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు







మొయినాబాద్ నవంబర్ 28( నగర నిజం)మండల పరిధిలోని స్వామి నారాయణ గురుకులాల విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకొని ప్రపంచస్థాయి క్రీడాకారులుగా ఎదగాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం మొయినాబాద్ మండలం ఎనికేపల్లి రివెన్యులోని శ్రీ స్వామి నారాయణ గురుకులలో నిర్వహించిన “గురుకుల ఒలింపిక్స్ 2024” క్రీడా వేడుకలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. తొలుత క్రీడాకారులు మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ స్వామి నారాయణ ట్రస్టు ప్రపంచవ్యాప్తంగా 60కి పైగా గురుకులాలు నిర్వహిస్తుందన్నారు. శ్రీ స్వామి నారాయణ ట్రస్ట్ దేశానికి ప్రపంచానికి విలువలు సంస్కృతి సాంప్రదాయాలతో కూడిన విద్యనందిస్తున్నారని తెలిపారు. మానవాళికి దేశానికి తగినంత సేవ చేసే అవకాశం ఈ విద్యాలయం ద్వారా లభిస్తుందన్నారు. దేశ సౌభాగ్యం, భారతదేశం సంప్రదాయాన్ని విలువలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పే అవకాశం ఈ విద్యాలయం ద్వారా లభిస్తుందన్నారు. ఖమ్మంలో ఇలాంటి విద్యాలయం ఉండాలని స్వామీజీని ఏర్పాటు చేయమని ప్రార్థించామని ఖమ్మంలో కూడా ఈ విద్యాలయం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం విద్యార్థులు చాలా మంది 20. ఇక్కడ చదువుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విద్యాలయం నుంచి వెళ్లే ప్రతి పౌరుడు తలెత్తుకొని భారతావని యొక్క సంస్కృతి సాంప్రదాయాలను చాటాలన్నారు. తెలంగాణ విద్యార్థులు చదువులతోపాటు క్రీడలలో సత్తా చాటాలన్నారు. క్రీడాకారులు తమ ప్రతిభ పాటవాలను చాటి తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తం చేయాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. చదువులతోపాటు క్రీడలలో రాణించిన వారికి ఉద్యోగ భద్రత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భవిష్యత్తులో ఒలంపిక్సు ఆతిథ్యమిచ్చేలా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేస్తామన్నారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక, మానసిక అభివృద్ధికి దోహద పడతాయన్నారు. శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని, మానసిక ఒత్తిడి తగ్గుతుందని, సామాజిక సంబంధాలు బలపడతాయన్నారు. వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. ఆటలతో మనసుకు ఆనందాన్ని ఇస్తాయని, శరీరాన్ని బలంగా ఆరోగ్యంగా ఉంచుతాయన్నారు. క్రీడలు ధైర్యాన్ని మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని వివరించారు. సామరస్యం, సహకారం, స్నేహం వంటి విలువలను పెంపొందిస్తాయని వీటికి తోడు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవచ్చున్నారు. తెలంగాణ ప్రభుత్వం గురుకులాల ద్వారా సమగ్ర విద్యా విధానాన్ని అమలు చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. అన్ని వర్గాల విద్యార్థులకు కార్పోరేట్ విద్యకు దీటుగా నూతన ఆధునిక సాంకేతిక పద్ధతులలో విద్యను అందిస్తున్నట్లు మంత్రి తుమ్మల వివరించారు. నూతనంగా ఇంటిగ్రేటెడ్ గురుకులాల ఏర్పాటుతో ప్రపంచస్థాయి విద్యా విధానాన్ని అమలకు పూనుకున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రీడల పోటీలకు దాదాపు 110 పాఠశాలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామినారాయణ గురుకుల్ విద్యా సంస్థలకు చెందిన స్వామీజీలు, ప్రిన్సిపాల్లు ప్రవీణ్ కుమార్, శేషు, అధ్యాపకులు, ఇతర పాఠశాలలకు చెందిన క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# మళ్ళాఖంబ్ రాష్ట్ర స్థాయి పోటీలకు వ్యాస్ మోడల్ విద్యార్థులు



రంగారెడ్డిజిల్లా /నగరనిజం: రంగారెడ్డిజిల్లా పెద్దఅంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూర్ వ్యాస్ మోడల్ స్కూల్ విద్యార్థులు కల్వకుర్తిలో జరుగుతున్న 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జిఎఫ్) మళ్ళాఖంబ్ రాష్ట్రస్థాయి అండర్ 14,17,19, పోటీలకు ఎంపికైన 9 మంది విద్యార్థులు యశస్విని, యజ్ఞ, గీత సౌమ్య,స్రవంతి,పద్మ,రంజిత్,చరణ్, పరశురాం,ప్రభు రాష్ట్రస్థాయి పోటీల్లో 27/11/2024 నుండి ఈ నెల 29 జరిగే పోటీల్లో పాల్గొంటారని వ్యాస్ మోడల్ స్కూల్ చైర్మన్ సర్వేశ్వర్ రెడ్డి తెలిపారు ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారు జాతీయస్థాయి పోటీకి ఎంపిక అవుతారని, ఈ సందర్భంగా వారికి అభినందనలు తెలిపారు .ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ విశాఖ కోచ్ శేఖర్ పాల్గొన్నారు.

# సిపిఐ సరూర్ నగర్ మండల కార్యదర్శి శ్రీ బాతరాజు నరసింహ్మ ఆధ్వరంలో జ్యోతిరావు పూలే 134 వర్ధంతి



సరూర్ నగర్/నగరనిజం: సామాజిక విప్లవకారుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతదేశం లో మొట్టమొదటి మహిళా విద్యను ప్రోత్సహించిన సంఘసంస్కర్త శ్రీ జ్యోతిరావు పూలే 134 వర్ధంతి సందర్భంగా న్యూ నాగోల్ లోని ఎస్.ఏ.డాంగే భవన్ లో సిపిఐ సరూర్ నగర్ మండల కార్యదర్శి శ్రీ బాతరాజు నరసింహ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ముఖ్యఅతిథిగా శ్రీ బొడ్డుపల్లి కృష్ణ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజానికి విద్య ఎంతో అవసరమని విజ్ఞానానికి దూరంగా ఉన్న అట్టడుగు సామాజిక వర్గాలను చైతన్యవంతం చేయడానికి పాఠశాలలు ప్రారంభించి ముఖ్యంగా స్త్రీ విద్యను ప్రోత్సహించిన సంఘసంస్కర్త శ్రీ జ్యోతిరావు పూలే చిరస్మరణీయుడని కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహకార దర్శిలు,బోయపల్లి రాములు గౌడ్,కందుల సుధాకర్,(సర్ నగర్ మండలమ్ )జిల్లాల కృష్ణ ఇంద్రిస్,జి శ్రీనివాస్,మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు వి నాగమణి, ఆర్ లింగస్వామి జి శోభ పి. అనిత,జి. శ్రీనివాస్ యు మల్లేష్ గౌడ్ పార్వతమ భాగ్య రమణమ్మ ప్రజాసంఘాల నాయకులు, వివిధ పార్టీ శాఖల కార్యదర్శులు పాల్గొన్నారు.

# అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలి

### ఫాఫ్ లైన్ సహాయంతో పాత నేరస్థులను గుర్తించవచ్చు

### ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ



ఇబ్రహీంపట్నం, నవంబర్ 28 ( నగరనిజం) : అపరిచిత వ్యక్తులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇబ్రహీంపట్నం సీఐ సత్యనారాయణ సూచించారు. గురువారం ఇబ్రహీంపట్నం ఆర్టీసీ బస్టాండ్ లోని ప్రయాణికులతో, విద్యార్థులతో ఆయన మాట్లాడారు... గ్రామాలలో కొత్తగా ఎవరైనా అనుమాదస్పధంతో కనిపిస్తే సమాచారం ఇవ్వాలని కోరారు. సైబర్ నేరాలగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా తమకు వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు. వృద్ధులు విలువైన ఆభరణాలు ధరించరాదని, రాత్రి వేళలో ఎవరైనా తలుపు తీయమంటే వెంటనే తీయరాదని వెల్లడించారు. యువత మద్యం, గంజాయి తదితర మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని హెచ్చరించారు. చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలన్నారు. సైబర్ నేరగాళ్ల పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బస్ స్టాండులలో దొంగతనాలకు పాల్పడుతున్నారని, అలాంటి వారిపట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. వెంట తెచ్చుకున్న వస్తువులు కూడా భద్రంగా ఉంచుకోవాలన్నారు. బస్సులో ప్రయాణం చేసేటప్పుడు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు సినిమాలకు, శికార్లకు దూరంగా ఉండాలన్నారు. చక్కగా చదువుకొని గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ఫాప్ లైన్ సహాయంతో పాత నేరస్థులను గుర్తించవచ్చని, ఫాఫ్ లైన్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ జంగయ్య, కానిస్టేబుల్ నాగేష్, పోలీస్ సిబ్బంది తదితరులున్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు : ఏసీపీ రాజు



ఇబ్రహీంపట్నం, నవంబర్ 28 ( నగరనిజం ) : విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు సూచించారు. గురువారం హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ ను ఆయన సందర్శించారు. సీఐ కృష్ణంరాజు, సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. అనంతరం ఏసీపీ రాజు మాట్లాడుతూ... విధుల్లో నిర్లక్ష్యం వద్దని సూచించారు. డ్రగ్స్, గంజాయి నిర్మూలన కోసం కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రగ్స్,గంజాయి పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. పెట్రోలింగ్ వ్యవస్థను పటిష్టం చేసి గ్రామాల్లో చోరీలను నియంత్రించాలన్నారు. గ్రామాల్లో అనుమాధస్పద వ్యక్తులను గుర్తించాలన్నారు. యువత మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా యువతపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. సైబర్ నేరగాళ్ల పట్ల అవగాహన సదస్సులు, సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం మీర్ ఖాన్ పేట్ గ్రామంలో ఉన్న అమెజాన్ డాటా సెంటర్ ను సందర్శించారు. ఆయా గ్రామాల్లో విద్యార్థులతో, యువకులతో మాట్లాడారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. మొబైల్ ఫోన్లకు, టీవీలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సీఐ కృష్ణంరాజు, ఎస్ఐ తేజం రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మానవతా ధృక్పథంతో వైద్య సేవలందించాలి

### ఇబ్రహీంపట్నం మున్సిపల్ చైర్పర్సన్ కప్పరి స్రవంతి




ఇబ్రహీంపట్నం, నవంబర్ 28 ( నగరనిజం ) : మానవతా ధృక్పథంతో వైద్య సేవలందించాలని మున్సిపల్ చైర్పర్సన్ కప్పరి స్రవంతి అన్నారు. గురునానక్ హోమియోపతి మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో ఉచిత హోమియోపతి వైద్యశాలను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా స్రవంతి మాట్లాడుతూ.. వైద్య విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు గ్రామీణ ప్రాంతంలోని పేదలకు వైద్య సహాయం చేయాలన్నారు. అనేక దీర్ఘకాలిక వ్యాధులను నయం చేసే సామర్థ్యం హోమియో వైద్య విధానంలో ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు వైద్యం అందించడంలో ఎంతో సంతృప్తి ఉంటుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేపట్టాలని కోరారు. ఈ సౌకర్యాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్రసాగర్, పవన్ సాయి ఆస్పత్రి డైరెక్టర్లు సతీశ్, ప్రియదర్శిని, హోమియో ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రిన్సిపాల్ డా.రేణుక, వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్‌రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలని ప్రత్యేక పూజలు

### ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి మల్ రెడ్డితోనే సాధ్యం

### మంత్రి పదవి కేటాయించి జిల్లా ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి

### యాచారం మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్



ఇబ్రహీంపట్నం, నవంబర్ 28 ( నగరనిజం ) : అభివృద్ధి ప్రదాత, ఇబ్రహీంపట్నం ఏమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి త్వరలో విస్తరించే రాష్ట్ర క్యాబినెట్లో చోటు కల్పించాలని యాచారం మాజీ వైస్ ఎంపీపీ గజ్జి రామకృష్ణ యాదవ్ అన్నారు. ఈ మేరకు గురువారం కర్మన్ ఘాట్ హనుమాన్ మందిరం, హయత్ నగర్ శివాలయంలో స్వామివార్లకి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధికారం ఉన్నా లేకున్నా ప్రజల మధ్యలోనే ఉంటూ పిలిస్తే పలికే రంగన్న 1981 నుంచి రాజకీయాలలో ఉండి ప్రజాసేవ చేస్తున్నారని అన్నారు. 1981లో హయత్ నగర్ మం డలం తొర్రూర్ గ్రామ సర్పంచుగా, 1986లో హైదరాబాద్ డీసీసీబీ డైరెక్టరుగా పనిచేశారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలోనే అతిపెద్ద నియోజకవర్గమైన నగరంలోని మలక్పేట్ నియోజకవర్గానికి 1994, 2004 సంవత్సరాలలో రెండు పర్యాయాలు శాసన సభ్యునిగా గెలుపొంది నియోజకవర్గంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేశారని గుర్తు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో కాంగ్రెస్ పార్టీనుంచి గెలుపొందిన ఏకైక నాయకుడని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఆయన కృషి కూడా ఎంతో ఉందన్నారు. కాబట్టి సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధిష్టానవర్గం ఆలోచించి మంచి ప్రజాదరణ ఉన్న సీనియర్ నాయకుడైన మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రివర్గంలో స్థానం కల్పించి ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని ఆయన కోరారు. మల్ రెడ్డికి మంత్రి పదవి కేటాయిస్తే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి పట్టు ఉంటుందని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి కేవలం మల్ రెడ్డితోనే సాధ్యమని అన్నారు. ఈసారి జరిగే మంత్రి వర్గంలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి తప్పకుండా చోటు దక్కుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# దివ్యాంగులకు ఉచిత బస్సు పాసుల పంపిణీ



ఇబ్రహీంపట్నం, నవంబర్ 28 ( నగరనిజం ) : యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలో గురువారం మాజీ సర్పంచ్ బందే రాజశేఖర్ రెడ్డి సహకారంతో 50 మంది దివ్యాంగులకు ఉచిత బస్ పాసులు పంపిణీ చేశారు. ఈ మేరకు గ్రామానికి చెందిన దివ్యాంగుడు మల్కాపురం శివశంకర ఆధ్వర్యంలో హైదరాబాద్ ఆర్టీసీ డిపో - 2 అధికారులు గ్రామానికి వచ్చి గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ కుమార్ చేతుల మీదుగా దివ్యాంగులకు డిస్టిక్ బస్ పాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... దివ్యాంగుల పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా నడుచుకోవాలని అన్నారు. దివ్యాంగులను ప్రతి ఒక్కరు గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు. దివ్యాంగులకు ప్రభుత్వం తగిన వసతులు కల్పించాలన్నారు. దివ్యాంగులకు ఎల్లప్పుడు తమ వంతుగా అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డీపో - 2 అధికారులు నాయిని అంజయ్య, శివరాజ్ గౌడ్, మల్కాపురం శివశంకర, మహేందర్, సుజాత, బాలమ్మ, కృష్ణయ్య, వెంకటయ్య, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి రాక కోసం డయాలసిస్ పేషంట్ల ఎదురు చూపులు

**తూప్రాన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో సుమారు 30 మంది డయాలసిస్ బాధితులు వేచి చూపు.**

**డయాలసిస్ కొరకు హైదరాబాద్ ,మెదక్, గజ్వేల్ కు 30 మంది పేషెంట్లు ప్రయాణం.**




మెదక్ బ్యూరో/ నగర నిజం: తూప్రాన్ వివరాల్లోకి వెళితే మెదక్ జిల్లా తూప్రాన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో డయాలసిస్ ఎక్విప్మెంట్ వచ్చాయని డయాలసిస్ పేషెంట్లు మీడియాతో తెలిపారు. తూప్రాన్ సిహెచ్ పరిధిలోని మనోహరాబాద్, తూప్రాన్, శివంపేట్, చేగుంట ,మాసాయిపేట్ ,వెల్దుర్తి మండలాల నుంచి సుమారు 30 మంది డయాలసిస్ పేషెంట్లు వారంలో కొన్నిసార్లు డయాలసిస్ చేసుకోవాల్సి వస్తుందని హైదరాబాద్కు, మెదక్ , గజ్వేల్ కు వెళ్లాలంటే ఆర్థికంగా భారం అవుతుందని, తూప్రాన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో డయాలసిస్ ఎక్విప్మెంట్ పేషెంట్లు వచ్చాయని త్వరితగతిన మంత్రిగారి చేతుల మీదుగా ప్రారంభించాలని పలువురు డయాలసిస్ బాధితులు మీడియా ప్రతినిధులతో మాట్లాడడం జరిగింది. డయాలసిస్ తో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ తూప్రాన్ సిహెచ్ సి లో త్వరగా డయాలసిస్ ఎక్విప్మెంట్ ను ప్రారంభించాలని డయాలసిస్ బాధితులు మీడియాతో వాపోయారు. తూప్రాన్ సిహెచ్ సి సూపర్డెంట్ అమర్ సింగ్ ను డయాలసిస్ సెంటర్ ఎప్పుడు ప్రారంభిస్తారని వివరణ కోరగా కొన్ని రోజుల్లో మంత్రి చేతుల మీదుగా ప్రారంభం కావడం జరుగుతుందని మీడియాతో తెలిపారు.

# ఫోర్త్ సిటీ రైతులతో కేఎల్ ఆర్ భేటీ

**భూములకు పరిహారం సముచితంగా ఇస్తాం**

**మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**





మహేశ్వరం నవంబర్ 28 (నగరనిజం) :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహేశ్వరం నియోజకవర్గం రూపురేఖలు మారుతున్నాయని మాజీ శాసనసభ్యులు కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు,కందుకూరు మండల రైతులతో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. తుక్కుగూడ కార్యాలయంలో వారితో కలిసి మాటమంతీ సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలపై మండిపడ్డారు. మూడు వందల ఫీట్ల రోడ్డు ద్వారా భూముల ధరలు పదిరెట్లు పెరిగి అన్నదాతలకు లాభం అవుతుందన్నారు. మెట్రో, వాటర్ లైన్లు కూడా పెద్దరోడ్డు ద్వారానే వేస్తామన్నారు.పరిహారం ఇచ్చే విషయంలో సీఎం రేవంత్ రెడ్డి కొత్త చట్టం, ల్యాండ్ పూలింగ్ ద్వారా సముచిత న్యాయం చేస్తారని కిచ్చెన్న భరోసా ఇచ్చారు. ఫోర్త్ సిటీ, గ్రీన్ ఫార్మా, హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ హబ్, స్కిల్ యూనివర్సిటీ ద్వారా కొత్త పట్టణంలో అంతర్జాతీయ సదుపాయాలు ఏర్పాటు చేస్తామని లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. రైతులు ఎవరూ అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు.

# మైనర్ బాలుడు అదృశ్యం

**కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మహేశ్వరం పోలీసులు**



మహేశ్వరం నవంబర్, 28 (నగరనిజం) :మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మైనర్ బాలుడు అదృశ్యమైన సంఘటన చోటు చేసుకుంది మహేశ్వరం సిఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం మహేశ్వరం పోలీస్ స్టేషన్ పరిధిలోని కోళ్ల పడకల్ గ్రామానికి చెందిన పుల్లమొల్ల జంగమ్మ రామచంద్రయ్య కుమారుడు చరణ్ కుమార్ (16) 9వ తరగతి పూర్తి చేశాడు, చదువు మానేసి ఇంటి దగ్గరే ఉంటున్నాడు, గత 15 రోజుల క్రితం ఇంటి నుండి బయటకు వెళ్లిన బాలుడు తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల బంధువుల ఇళ్లలో వెతికిన ఫలితం లేకపోవడంతో గురువారం మహేశ్వరం పోలీసులకు ఫిర్యాదు చేశారు, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మహేశ్వరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు, బాలుడి ఆచూకీ తెలిసినవారు మహేశ్వరం పోలీసులను సంప్రదించాలని సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ట్రైనీ ఐపీఎస్ అధికారుల బృందం

# తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్తూ సారధ్యంలో గవర్నర్ ను కలిసిన ఐపీఎస్ బృందం



**గవర్నర్ కు మెమొంటోను అందజేసిన డైరెక్టర్ అభిలాష బిస్తూ**

రాజేంద్రనగర్, నవంబర్ 28(నగరనిజం ప్రతినిధి):తెలంగాణ పోలీస్ అకాడమిక్ చెందిన పలువురు ఐపీఎస్ అధికారుల బృందం గురువారం నాడు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.2022 బ్యాచ్ కు చెందిన ఆరుగురు,2023 బ్యాచ్ కు చెందిన నలుగురు ట్రైనీ ఐపీఎస్ అధికారుల బృందంతెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్తూ సారధ్యంలో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలుసుకున్నారు. ఈ మేరకు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్తు గవర్నర్ కు అకాడమీ మెమెంటోను బహుకరించారు. గవర్నర్ ను కలిసిన వారిలో అకాడమీ డైరెక్టర్ తో పాటు డిప్యూటీ డైరెక్టర్ సునీత మోహన్, లైజన్ ఆఫీసర్ డి.ఎస్.పి గోపు శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# జ్యోతిబాపూలే ఆశయాల సాధనకు కృషి చేయాలి

## - సామాజికవేత్త పెండ్యాల సాయి మల్లిక్-

**మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి పెండ్యాల సాయి మల్లిక్ ఘనంగా నివాళి**

**రాజేంద్రనగర్ చౌరస్తా వద్ద ఘనంగా జ్యోతిబాపూలే 134 వ వర్ధంతి వేడుకలు**





రాజేంద్రనగర్, నవంబర్ 28(నగరనిజం ప్రతినిధి):మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాల సాధన కోసం యువత కృషి చేయాలని సామాజికవేత్త శ్రీనివాస సేవాసమితి చైర్మన్ పెండ్యాల సాయిమల్లిక్ పిలుపునిచ్చారు. జ్యోతిబాపూలే పేదరిక నిర్మూలన తోపాటు సామాజిక సేవా కార్యక్రమాలతో దేశానికి మార్గ నిర్దేశం చేసిన గొప్ప యోధుడు అని ఆయన కొనియాడారు.రంగారెడ్డి జిల్లాలోని రాజేంద్రనగర్ చౌరస్తా వద్ద గురువారం నాడు మహాత్మ జ్యోతిబాపూలే 134వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ప్రముఖ సామాజికవేత్త శ్రీనివాస సేవా సమితి చైర్మన్ పెండ్యాల సాయి మల్లిక్ తో పాటు ఎన్ డి ఎస్ ఎస్ ఎస్ సభ్యులు శ్రీమ, శ్రీకన్, రాహుల్ కిరణ్, మల్లేష్, నిఖిల్, సన్నీ రాజ్ తదితరులు జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. జ్యోతిబాపూలే అమర్ రహే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన పెండ్యాల సాయి మల్లిక్... మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలకు అనుగుణంగా యువత నడుచుకోవాలని, ఆయన ఆశయాలను సాధించడానికి ప్రతి ఒక్కరు కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు.

# నేడు పాల్మాకుల్ కేజీబీవీ స్కూల్‌కు సోనూసూద్

**కేజీబీవీ స్కూల్ ను అందంగా తీర్చిదిద్దుతున్న సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి**

**పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించనున్న సోను సూద్**





రాజేంద్రనగర్, నవంబర్ 28(నగరనిజం ప్రతినిధి):ప్రముఖ బాలీవుడ్ సినీ నటుడు సోనుసూద్ నేడు శంషాబాద్ మండలంలోని పాల్మాకుల్ కేజీబీవీ స్కూలును సందర్శిస్తారని ప్రముఖ సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని పాల్మాకుల్ వద్ద సమస్యలకు నిలయంగా మారిన కేజీబీవీ పాఠశాలను సామాజిక వేత్త కందకట్ల సిద్దు రెడ్డి సొంత డబ్బులు వెచ్చించి అందంగా తీర్చిదిద్దుతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం పనులు ముగింపు దశకు చేరిన నేపథ్యంలో సిద్దు రెడ్డి సేవా కార్యక్రమాల పట్ల ప్రశంసల జల్లు కురిపించిన సినీ నటుడు సోనుసూద్.... శుక్రవారం నాడు పాల్మాకుల్ కేజీబీవీ పాఠశాలను సందర్శించనున్నారు. ఈ మేరకు కేజీబీవీ పాఠశాల లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించడంతో పాటు స్కూల్ విద్యార్థులతో సోను సూద్ ఇంటరాక్షన్ కానున్నారు. సోను సూద్ పర్యటన నేపథ్యంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికేందుకు కందకట్ల సిద్దు రెడ్డితో అధికారులు ఏర్పాట్లు చేశారు.

**వీడియో సందేశం పంపిన సోను సూద్**

మరోవైపు తాను శుక్రవారం నాడు ఉదయం 8-30 కి శంషాబాద్ మండలం లోని పాల్మాకుల్ కేజీబీవీ స్కూల్ కు వస్తున్నట్లుగా సోను సూద్ స్వయంగా వీడియోస్ సందేశం పంపారు. విద్యార్థులతో ఆనంద క్షణాలను పంచుకోవడానికి తన సిద్ధంగా ఉన్నానని... విద్యార్థులు కూడా సిద్ధంగా ఉండాలని ఆయన వీడియోస్ సందేశం ద్వారా సూచించారు.



# గొప్ప మహనీయుడు ' జ్యోతిరావుపూలే '

**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కానుగుల మహేష్**

**గురుకుల కళాశాలలో మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి**



ఇబ్రహీంపట్నం, నవంబర్ 28 ( నగరనిజం ) : సమాజంలో అన్నగారిన వర్గాల అభ్యున్నతి వారి విద్య అభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కానుగుల మహేష్ అన్నారు. గురువారం జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కానుగుల మహేష్ మాట్లాడుతూ...సమాజంలో కుల వివక్ష అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాల హక్కులు మహిళలకు చదువుకొని అవకాశం కల్పించిన గొప్ప సంఘసంస్కర్త సామాజిక ఉద్యమకారులు మార్గదర్శి మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. అణగారిన వర్గాల ప్రజలకు విద్యాబోధన చేసిన మహనీయుడు జ్యోతిరావుపూలే అని అన్నారు. బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావుపూలే అని అన్నారు. ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని అన్నారు. పూలే కృషి, త్యాగం, పట్టుదల ఎంతో గొప్పదని అన్నారు. పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు భర్తకి రాజు, చింతకింది జంగయ్య, నిట్టూ మహేష్, చందు, కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఉసేన్, పుష్ప, నాగమ్మ, స్వరూపరాణి, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

### తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతల రాకేష్ భవాని



ఇబ్రహీంపట్నం, నవంబర్ 28 ( నగరనిజం ) : యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతల రాకేష్ భవాని అన్నారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో( టిజిన్యాబ్ ) ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ లోని ఎంసిహెచ్ఆర్డిలో తెలంగాణలోని అన్ని యూనివర్సిటీల నుండి ఎంపిక చేసిన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులకు యువతలో మాదకద్రవ్యాల దుర్వినియోగం, నివారణ, అవగాహన, పునరావాసం' అనే అంశంపై రాష్ట్రస్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం బాలుర విభాగం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి, తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతల రాకేశ్ భవాని ఎంపికై శిక్షణలో పాల్గొని నిర్వాహకులచే ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాకేశ్ భవాని మాట్లాడుతూ... నేటి యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా చూసే బాధ్యత అందరిదన్నారు. ప్రభుత్వము, అందరి సమిష్టి కృషితోనే మాదకద్రవ్యాల కట్టడి సాధ్యమన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలో కళాశాలలో ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణకు ప్రహరీ కమిటీలను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో యాంటీ నార్కోటిక్స్ బ్యూరో(టిజి న్యాబ్) డైరెక్టర్ సందీప్ శాండిల్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సీపీఐ(ఎం) మండల మహాసభలను జయప్రదం చేయండి

### సీపీఐ(ఎం) ఇబ్రహీంపట్నం మండల కార్యవర్గ సభ్యులు పి.జగన్



ఇబ్రహీంపట్నం, నవంబర్ 28 ( నగరనిజం ) : భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సీపీఐ(ఎం) ఇబ్రహీంపట్నం మండల 9 వ మహాసభలు డిసెంబర్ 1వ తేదీన బొంగ్లూర్ గేట్ కళ్ళెం జంగారెడ్డి గార్డెన్ లో జరుగుతున్నాయని ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యవర్గ సభ్యులు పి. జగన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... పేద, బడుగు బలహీన వర్గాల, కార్మికులు, కర్షకుల సమస్యలపై నిరంతరం సీపీఐ(ఎం) పార్టీ పోరాటం చేస్తుందన్నారు. పేదల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం సీపీఐ(ఎం) నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు. పేదల సమస్యలను పరిష్కరించడంలో సీపీఐ(ఎం) ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ మండలంలో భూమి పోరాటాలు ఇళ్ల స్థలాల పోరాటాలు నిర్వహించి ఎంతో మంది పేదలకు భూమి ఇంటి స్థలాలు పంచిన చరిత్ర సీపీఐ(ఎం) పార్టీకి ఉందని అన్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం, నియంతృత్వ విధానాల మూలంగా నేటికీ పేద మధ్యతరగతి ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. ఈ మహాసభల్లో ప్రజలు రైతులు, కార్మికులు, వృత్తిదారులు, నిరుద్యోగుల సమస్యలు చర్చించి వాటిపై భవిష్యత్తు పోరాటాలు రూపొందిస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రజలందరూ ఈ మహాసభల జయప్రదానికై సహకరించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. మహాసభలకు సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలు అభిమానులు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు.

# అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగు నింపిన సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతి రావు పూలే

### సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్.



కుత్బుల్లాపూర్, నవంబర్ 28,(నగర నిజం):బడుగులకు విద్య నేర్పిన ఆశ జ్యోతి అణగారిన వర్గాల అక్షర దీపం మహాత్మ జ్యోతిరావు పూలే అని సిఐటి యు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్ అన్నారు.మహాత్మ జ్యోతిరావు పూలే 134వ వర్ధంతి సందర్భంగా షాపూర్ నగర్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ఈ దేశంలో బ్రాహ్మణ మనుస్మృతి స్త్రీలను దళితులను బహుజనులను బానిసలుగా చేసి అక్షరానికి ఆస్తికి దూరం చేసి అనేక వివక్షలకు గురిచేసిన మనువాదంపై తిరుగుబాటు చేసి ప్రకృతిలో సగభాగమైన స్త్రీని బానిసగాచేసి ఆ బానిసత్వం నుండి విముక్తికై ఈ దేశంలో స్త్రీకి చదువు నేర్పాలని అది తన ఇంటి నుండే ప్రారంభం కావాలని మొదటగా తన భార్య అయిన సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పి ఆమె ద్వారా అన్ని వర్గాల స్త్రీలకు చదువు చెప్పాలని అగ్రవర్ణాల నుండి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎంచుకున్న మార్గాన్ని వదల లేదని అన్నారు మహాత్మ జ్యోతిరావు పూలే చూపిన మార్గాన్ని ముందుకు తీసుకుపోవడానికి మనువాదానికి మనుస్మృతికి వ్యతిరేకంగా పోరాడటమే జ్యోతిరావు పూలే కు నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో.సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి ఈ దేవదానం. మండల ఉపాధ్యక్షులు పసుల అంజయ్య, శ్రీనివాస్ గోపాల్, సిద్దు, వజీర్ షఫీ, జావేద్, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే స్ఫూర్తితో బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడాలి

### ఐఎన్‌టియు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్.



కుత్బుల్లాపూర్, నవంబర్ 28, (నగర నిజం):జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో ని మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ కాంటెస్ట్ కార్పొరేటర్ గూడ వరమ్మ కార్యాలయంలో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్. మాట్లాడుతూ భారత సాంఘిక విప్లవ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే మనుధర్మం నాలుగు పాదాల మీద నడుస్తున్న సమయంలో మహిళలకు విద్యతోనే సాధికారిత ఉంటుందని మహిళలకు ప్రప్రదంగా పాఠశాల ఏర్పాటు చేసి విద్యనందించారు తన భార్యకు చదువు నేర్పి మహిళలకు టీచరుగా అవకాశం కల్పించారు కుల మతాలకు వ్యతిరేకంగా మను ధర్మానికి వ్యతిరేకంగా పోరాడారు బీసీ లందరూ ఐక్యంగా ఉండి మహాత్మ జ్యోతిరావు పూలే స్ఫూర్తితో రాజ్యాధికారం వైపు పోరాడాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ కుల గణన జరుపుతుందని స్థానిక సంస్థల్లో బీసీల వాటా కోసం పోరాడాలని చట్టసభలలో జనాభా ప్రాతిపదిక మీద వాటా కోసం పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ వర్ధంతి కార్యక్రమంలో. మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ. బీసీ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండ మహేష్. దళిత నాయకులు యాదగిరి. కాంగ్రెస్ నాయకులు బాబు శేఖర్ దరిపెల్లి యాదగిరి మహిళా నాయకులు కళావతి లక్ష్మి సులోచన తదితరులు పాల్గొనరు.

NN NEWS

నగర నిజం

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE